Reg. No. M. 3152. 29-4-49 శుక్రవారము

# రైతులకు రైతు కాంగ్రెస్ హితవు

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 17

## జమీన్ రైతు ఉగాది సంచిక.

శ్రీ యన్. వి. రామానాయుడుగారికి. "శిక్షాశ్రమము"
సంపాదకులు-జమీన్ రైతు-నెల్లూరు, వేటపాలెము ఏప్రెల్ 15.

ఆః: పూర్వకముగా,

ఆర్యా,

మీరుపంపిన 'జమీన్ రైతు ఉగాది సంచిక' అన్నివిధాలా చాలా ఆకర్షకంగా ఉన్నది. పద్యగద్య వ్యాసాలు హృద్యములు. మీ సమర్థతవల్ల ఇటువంటి అందమైన సంచిక ఆంధ్ర పాఠకులోకానికి అందింది, అభినందనములు.

శుభం భూయాత్!

శ్రీ శివశంకరస్వామి.

## లోకాభిరామాయణం

చండి జగన్నాథం

1951 లో ఇండియా ఆహారంలో స్వయం సమృద్ధిగా వుంటుందని సర్కార్‌వారి నమ్మకం. మన ఆహార పరిస్థితిని వృద్ధిచేసేదానికి ప్రపంచ ఆహార సంఘ కార్యకర్తగా వుండిన సర్‌జాన్ బాయిడ్ఆర్ ఆశే నిపుణుని సేవనుకూడా ఇండియా ప్రభుత్వం పొందగలిగినది.

ఆకస్మాత్తుగా పిడుగు పడింది. పది సంవత్సరాల తర్వాతకూడా ఇండియా ఏడాదికి పది లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని దిగుమతి చేసుకోవలసి వుంటుందని ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ డాడ్ మహాశయుడు ఏప్రిల్ 23 వ ఢిల్లీలో ప్రకటించారు. అధికార వర్గముల సంభ్రమాశ్చర్యములను వేరుగా వర్ణించ వలెనా?

ఇండియా సర్కార్ తెచ్చుకొన్న నిపుణుడు బాయిడ్ లోగడ సేవించిన సంస్థకే డాడ్ నేడు కార్యకర్త.

మొత్తానికి ఇండియా ప్రభుత్వంవారి అంచనా ఇది: వచ్చే పంటలో 45 లక్షల టన్నుల ధాన్యం ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. 1949 మే 11 తేదికి 8 లక్షల 16 వేల చిల్లర టన్నుల గోధుమ, 72 వేల అయిదువందల టన్నుల బియ్యం ఎగుమతి చేయవచ్చును. (1948 లో ఆస్ట్రేలియా గోధుమ ఎగుమతి ఇండియాకు ఎక్కువగా జరిగింది.)

• • •

ఇండోనేషియా సమస్య పరిష్కారం కావే లేదు. డచ్‌వారి పేచీలు ఎక్కువైనవి. అమెరికా బ్రిటిష్ దేశాలకు తోడునీడలుగా డచ్‌వారు చాలాకాలం వుండిరి గనుక, ఆదేశాలకు డచ్‌వారి మీద అభిమానం పోలేదు. ప్రపంచరాజ్య సమితి నిర్ణయాన్ని డచ్‌రాజ్యం బుట్టదాఖలా చేసింది.

జావా అనే ప్రజారాజ్యంపై డచ్‌వారి దురాక్రమణను అరికట్టడానికి అట్లాంటిక్ పత్రంలో చోటులేదు. అగ్రరాజ్య రక్షణకేనా ఈపత్రాలు గరాగ్రలన్ని?

వియత్‌నాం అనే ఇండోచైనా ప్రజారాజ్యం కోసమా దురాక్రమణ గావించే ఫ్రెంచి పెత్తం దార్ల మురా మారింది. ఒకశక్తిలేని 'చక్రవర్తి'ని ప్రతిష్ఠాపన చేశారు. అడిగేవారెవరు లేరు కదా ఈపనులు సాగిపోవడంకే వరపంట కొనాపండే ఇండోచైనా ప్రాంతం ఈ 'చక్రవర్తి'

రాజ్యంలో చేరవలసిందని ఫ్రెంచివారు ఆనందిస్తున్నారు.

• • •

చైనాలో యాంగ్‌ట్సీ నదికి దాటి దక్షిణానికి కమ్యూనిస్టులు రారని జోస్యంచెప్పిన వారి మాట ఖాళీ అయినది. నాంకింగ్ అనగా ఉత్తరాన వుండిన చైనా ప్రభుత్వపీఠం పడిపోయింది.

కమ్యూనిస్టులు హాంగ్‌కాంగ్‌మీదికి వస్తారని అక్కడి శ్వేతప్రముఖులు భయపడుతున్నారు. బ్రిటిష్‌వారి నౌకలపై కమ్యూనిస్టు బృందాలు కొన్ని ఫిరంగులు పేల్చినవి. కొందరు బ్రిటిష్ వారుహతులైనారు. బ్రిటన్‌లో కోపం ఉద్రేకం కలిగింది. బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన హారీపొలిట్ మీదికి జనం ఎగబడ్డారు- సమయానికి రక్షకభటులు అడ్డుపడినారు.

• • •

ఇంగ్లాండ్ బ్యాంక్‌లో మన స్టర్లింగు నిల్వల ఖాతాజమఖర్చులుచూడగా,600 కోట్లుఅమాంతాపతుగాఎగిరిపోయిందని తెలుస్తున్నది.బ్రిటిష్ పెట్టుబళ్లను కొనివేసి, విదేశ కంపెనీలను మనం స్వాధీనం చేసుకునేందుకుకీ స్టర్లింగు నిల్వలు వాడుకోవాలని లోగడ అనుకున్నాము. ఇప్పుడు 100 కోట్ల స్టర్లింగు ఏటా తింటున్నాము. ఉండి సహ్యమికే అది సరిపోతున్నది. ఇంకా ఎక్కువే అవుతున్నది.మిగతిఅమాంతాపతు అనుకోని ఖర్చులక్రింద పోతున్నది.బ్రిటిష్ సంస్థలు, విదేశ కంపెనీలు భద్రంగా వ్యాపారం సాగించుకోవచ్చును-

• • •

—కొరకు 12 వ పేజిలో

## తమధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణయధర కిచ్చి,వ్యవసాయపరికరాల కంట్రోలు రేట్లుకు పొందడ మలవర్చు కొనవలెను.

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ కార్యవర్గ సమావేశము 26తేది విజయవాడలో శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య గారధ్యక్షతన జరిగింది. ఆసమావేశంలో చేయబడిన తీర్మానముల సారాంశం.

రైతుసేవకులు సాధనాల పెదతిరుపతిరాయుడు, నల్లమోతు రంగదాసు, చిరువోలు రాధాకృష్ణమూర్తి గార్ల అకాలమరణాలకు విచారిస్తూ, వారికుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు.

గవర్నర్ జనరల్ చే ఆమోదింపబడిన జమీల రద్దుచట్టం వెంటనే మద్రాసు ప్రభుత్వము అమలు జరుపవలెననియు, శిస్తు తగ్గింపు బిల్లుకు సంబంధించినంతవరకు జమీలలోపాటు ఇనాములకుకూడ శిస్తుతగ్గింపు వర్తింపచేయ వలెననియు, ఏది 1908 సంవత్సరం ఇనాములో లిస్టు ప్రకటించనట్లో, రైతులకు–ఇనాముదార్లకుగలుగు సంఘర్షణలు కొంతవరకుతొలగగలవనియు, రెంటుకిడ్షన్ ఆఫీసర్ల తమ కార్యక్రమము యొంతవరకు చేసినది, యేవిధానము అవలంభించుచున్నది ఏఏ గ్రామములకు యేరకముగ శిస్తు తగ్గించునున్నది మద్రాసు "రాష్ట్రసమాచార్"లో ప్రకటిస్తు యుండవలెననియు, లోగడ శ్రీ కళా వెంకటరావుగారు రెవిన్యూమంత్రిగా యున్నప్పుడు ప్రకటించినవిధముగా వెంటనే "ఇనాము రద్దు బిల్లు" ప్రవేశపెట్టవలెననియు మద్రాసు ప్రభుత్వమును కోరుతూ-

మార్కెటింగ్ సౌకర్యములధికము చేయుటకు మార్కెటింగు షెడ్ లేనప్పుడు ఏర్పాటు చేసుకోవలసినదిగా మార్కెటింగు షెడ్ లేనప్పుడు లేని జిల్లారైతు కాంగ్రెసుసంఘములవారిని కోరుతూ-

తూర్పు గోదావరిజిల్లాలోగాక యూపంవత్సరం రైతాంగ విద్యాలయము నైజాము 'పాలేరు'గ్రామంలో జరుపుటకు నిర్ణయిస్తూ-

మిగులు జిల్లాలయిన ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలలో ధాన్యము రైతులవద్దనుండి కంట్రోల్ రేటుకన్న తక్కువకు ఖరీదు చేయుచున్నారనియు, మెట్టప్రాంతములయినరాయలసీమ, విశాఖజిల్లాలలో రైతులు కంట్రోలు రేటుకన్న అధికముగ అమ్ముచున్నారనియు తెలియవచ్చినది. రాష్ట్రములోవున్న వివిధప్రాంతీయ ధాన్యంధరల తరుగు హెచ్చులు దృష్టియందుంచుకొని రైతు కాంగ్రెస్ సంఘమువారు మిగులు జిల్లాలలోప్రభుత్వము రైతులకుకంట్రోలురేటు యిప్పించవలెననియు, తరుగుజిల్లాలలో రైతులు చేయు అధర్మముపట్ల యీ సంఘమువారు తమ తీవ్రఅసమ్మతిని తెలియజేయుస్తూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ధాన్యమిచ్చుట, అవసరమయిన వ్యవసాయపరికరములు, కంట్రోలు వస్తువులు కంట్రోలురేటుకు పొందుటఅలవర్చుకొనవలసినదని మెట్టరైతుల హెచ్చరిస్తూ-

రైతులు ధాన్యం ధరలను పెంచమనినప్పుడు కూలీలు, కూలీలు కూలీఅధికము చేయాలనినప్పుడు రైతులు వ్యతిరేకించుట జరుగుచున్నది. ఏదికివారు వారి న్యాయమైన కోర్కెలనట్లు పరి

కొరకు 12 వ పేజిలో—

## శ్రీ సీతారామ యింజనీరింగ్ వర్క్సు & సామిల్సు

శెట్టిగుంటరోడ్ — స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు

మా మిల్లువద్ద అన్ని జాతుల ప్రానులు - కొయ్యలు కోరినప్రకారము సైజువారిగ సరసమైనచార్జీలకు - వెంటనే మిషన్ మూలముచే కోసి యివ్వబడును. కాస్టింగుపనులు - లేతుమిషన్‌లమీద టర్నింగుపనులు శుద్ధముగను - సరసముగను - అనుభవంగలపనివారలచేతియామరిచేయించి యివ్వబడును. మిషనరీ - లారీ - మోటారుసామానులకుగూడా ఎలెక్ట్రిక్ వెల్డింగు పనులు చేయబడును. సకాలములో యివ్వగలము. రైసుమిల్లులకు సంబంధించిన పెద్ద ఆయిలు - స్టీము - ఆయిలుయింజనులు పూర్తిగా రిపేరుచేసి - మావద్దనే ట్రయిలుచేసియివ్వగలము. వెల్డింగులకు కావలసిన గ్యాస్‌యింజనులు రిపేరుకావలసినను మాకు తెల్పిన యింజనులుండుచోటికేవచ్చి రిపేరుచేసి ట్రయిలుచేసియివ్వగలము. పెనాలు - కంచులు - మినుములు - ట్రస్సులు - సిమెంటు స్లాబులకు కావలసిన కమ్మితడికలు వెల్డింగుతో తయారుచేసి యివ్వగలము. సెనగలు వగయిరాలు మిల్లులో పప్పులుచేసి యివ్వగలము—




## పెంచలకోన తిరునాళ్ల

9 తేది ( మే నెల ) హ్యాములవారు కొండకు వెంచేయుట.
10 తేది హనుమంతు సేవ
11 ,, జయంతి
12 ,, కళ్యాణమహోత్సవము
13 ,, గోనుపల్లెకు వెంచేయుట.

## గోనుపల్లె రేషన్

పలకమీదవారికి పలుకుడుముందెవారికి,
తీసుకొంచెడిదాటు తీస్తివేసు.
రేషనింగు ధరల రేటులెంగాదురా
పితలికుంకకొంక విపరీతంక !

—ఒక కవి.

## అనుమసముద్రంపేట

జమీనులో పాశురయ్య తిరునాళ్లలో చ్చినపుడు యివ్వాల్సిన యింటిపాడుగు అర్ధశారు సలిసిన్ను క్రమ 10/- శాసనేటులు ( 730 నం. ) నం4—8—0 యింకా యివ్వలేదు. ఆదిగదితి చాలయిపోయింది. ఇంకనన్నా యివ్వండి.

—తూటుకూరు శ్రీరంభిత్త్యా

## పేరూరు

యువజన గ్రంథాలయ ప్రారంభోత్సవము శ్రీ మానంటి బాపిసీదుగారిచే జరుపబడినది. ధరణి కోట వెంకటసుబ్బయ్యగారు గ్రంథాలయముల ప్రయోజనములగూర్చి విపులముగా నివేదించారు. శేషేంద్రశర్మగారు కొన్ని పద్యములను చదివినారు జాతీయగీతముతో సభముగిసింది. —ఒ. వి.

## రేములబంగి

(దర్శి తాలూకా) తే 21-4-49ది మధ్యాహ్నం ఒకటిన్నర గంటలప్పుడు. ఒకయింటికి నిప్పంటు కొని, తర్వాత గ్రామమంతా మంటలావరించి గ్రామంమొత్తం కాలిపోయినది. గింజలు,దాదాపు 100 గొర్లు కొన్ని పశువులు నష్టమయినాయి. ప్రస్తుతము ఆ గ్రామస్థులకు తినుటకు తిండి లేని దీనస్థితి యందున్నారు. మహాదేవశర్మగారు చుట్టు పట్టులగ్రామాలకువెళ్ళి ఆరాత్రి భోజనం తెచ్చి గ్రామస్థులకు పెట్టినారు. హరిజనులకు 500 యిచ్చు పట్లు ఒక ఉదారుడు మాటయిచ్చాడు. గవర్న మెంటు వారు చుట్టుపట్టుగల గ్రామస్థులు కొంత సాయం చేయవలసినదిగా ప్రార్థన —బాధితుడు

## బెరికి (సేలంజిల్లా)

తే 22.4.49 ది అఖిలభారత రాజరాజేశ్వరీ వైద్యశాల ద్వితీయవార్షికోత్సవం జయప్రదముగా జరిగినది. ప్రముఖులు కొంతమంది వైద్యశాల నిర్వహణము దానివలనగలుగు ప్రయోజనము మొదలగు విషయములగూర్చి ప్రసంగించారు. —కార్యదర్శి.

## గుంటూరు

గాంధీ జాతీయ స్మారకనిధి కూపన్ల పుస్తకంపో యింది. ఆపుస్తకంలో 50కూపన్లుకలిగి 492051 B/1 మొదలు 492100 B/1వరకుగల కూపన్లున్న వి.ఆ పుస్తకము ఎవరికైనా దొరికి ఏమన్నా నిధి వసూలై వుంటే తక్షణం పంపినట్లయితే 25 రు బహుమా నంగా యివ్వబడును. పంపదలచినవారు యీ క్రింది అడ్రసుకు పంపప్రార్థనము.

'కర్షక' కార్యాలయం

అరండలుపేట, 14 లైను, గుంటూరు.

## గూడూరు

పాకల బాలయ్యగారి వైనుమిల్లులో తే 16-4-49 ది బెల్టుపట్టుకొని కత్తి మునుస్వామి అను ఒకయానాదివిద్యార్థి మరణించాడు. అధి కారులు తగుజాగ్రత్తతీసుకొని యిలాటి దుర్మర ణాలు జరుగకుండా గమనించాలి. —మిల్లుకూలి.

## దామరమడుగు

"యువజన కళానిలయం" అను పేరుతో ఒక నాటకసమాజాన్ని నిర్మించారు. రైతురాజ్య-కూలి రాజ్య-వినోదయం అను సాంఘిక నాటకాలతో బ్యాయయులుకేర వికారాలు వసూలు చేయుచు న్నారు. కొంతమంది పెద్దలు తగు ప్రోత్సాహమివ్వ వట్లుకూడా తెలుస్తున్నది. కళను పోషించటం ముదావహం. —కళాభిమాని.

## పూడుపర్తి

ఈగ్రామరోడ్డును ఎవరికి కంట్రాక్టుకుయిచ్చినా పేరుపొడవుటకన్నా, సొన్నభూమో, గుంటామిట్టా సవరిస్తారేగాని ఒక్కసారైనా సరైన కంకరవేసి బాగాచేయించలేక్, యిది కంట్రాక్టరుదాను లోపమంటారా? లేక ఓవర్సీయరుగారి లోపమంటారా? ఏదేట్లున్నా! ఈదినవన్నా తగుజాగ్రత్తగా రోడ్డు వేయించడంమేలు. —పురవాసి.

## కోట

హైస్కూలువిద్యార్థులకు సముద్రానికిపోన్నానానికి తీసుకుపోయి మాస్టరుగారు జాతిమత విచక్షణతో హరిజనవిద్యార్థుల పగొరకపరచారని తెలుస్తున్నది. మానవలోకంలో శ్రీ పురుష భేదం తప్పించే యింకేమన్నా భేద మున్నదంటారా! అలా ప్రవర్తించక మీ ప్రవర్తనను సవరించుకొని తోడిమానవానికాన్ని సోదరభావంతో చూడండి. "మహాత్ములకు లోకమే కుటుంబం"మనిఅన్నారు. తెలిసినవారు. బోధింపతగినవారు - మీరేఅలా ప్రవర్తిస్తే ఎలాగండి మాస్టరుగారూ!

—సముద్రము.

## పల్లమాల

సిర్కా రైతుకాంగ్రెస్ హరిజన మహాసభ పి. సుబ్బరామదాసు గారధ్యక్షతన తే 1-4-49 ది జరిగినది. కటికనేని కల్యాణరావు గారు ప్రారంభోత్సవము జరిపినారు. సభలో జరిగిన కొన్ని తీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరింపబడెను. —సభికుడు

## కొత్తపాలెం

550 మంది జనాభా కలిగివుండికూడా మా గ్రామానికి పాఠశాలలేకుండడం విచారకరం. జంగం నారాయణ శెట్టిగారు పురితింగా పాఠశాలగృహమును కట్టించుటకు వాగ్దానంచేశారు విద్యాశాఖాధికారులు గమనించి ఒక పాఠశాలను జరుపు యేర్పాట్లుచేయుదురని ఆశిస్తున్నాము. —పౌరుడు.

## చిన్నసామికుండ్రిక

ఈ ప్రాంతముల గ్రామాభివృద్ధికై ఒక కేంద్రమును నిర్మించవలసినదని వదికి సమీపమున 10 ఎకరముల పొలము ఉచితముగా ఇచ్చునట్లు కస్తూరీబానిధికి తెల్పుకోవడమైనది. —ఒ. వి.

## ముచ్చివోలు

13-4-49 రామ భజనమందిరంవద్ద గంటి బాప య్యగారధ్యక్షతన సమావేశమై న సభలో సుబ్రహ్మణ్యదాస్ గారు గాంధీ ఆశయముల గూర్చి ప్రసంగించిరి. ఆ సభలో సదరు ప్రాంతముల యందు సిటీవసతిని కల్పించవలసినట్లు ప్రభుత్వము వారిని కోరిరి. —కమిటీ పెద్దలు.-

## వేదాయపాళెం

శ్రీరామ నవమినాడు శ్రీరాముని కళ్యాణ మహోత్సవము అతి వైభవంగా జరిగింది. గ్రామం పుట్టినప్పటి నుండి యిదే మొదలు ఉత్సవం జరగటం. పేద సాదకు 500 మందికి అన్నదానం చేశారు. గ్రామస్థులంతా చేరి ఒక మండపం నిర్మించే యేర్పాట్లు చేయడం మేలు. భక్తి లేనిదే ముక్తి ఎలా వస్తుంది. లేలా ఒక చేయివేసి గుడి కట్టండి.

—భక్తుడు.

## శ్రీశైలమహాక్షేత్రమునకు రోడ్డునిర్మాణము

మార్గము: మార్కాపురం, దోర్నాల, చింతల, గుమ్మలశైలం, చినారుట్ల, శిఖరం, శ్రీశైలం. మొత్తం 67 మైళ్ళు.

మార్కాపురం రైలుస్టేషనునుండి బెజవాడకు 100 మైళ్ళు (M. G.), మార్కాపురం నుండి దోర్నాల 24 మైళ్ళు బస్సుసౌకర్యము వున్నది. దోర్నాలనుండి చింతల 10 మైళ్ళు బండ్లసౌకర్యము వున్నది. చింతలనుండి గుమ్మలశైలం 4 మైళ్ళు ఫారెస్టురోడ్డు వున్నది. గుమ్మలశైలంనుండి చినారుట్ల 9 మైళ్ళున్నూ, చినారుట్లనుండి శిఖరం 4½ మైళ్ళు శిఖరంనుండి శ్రీశైలం 4½ మొత్తం 18 మైళ్ళు మాత్రము యేసౌకర్యములులేక యాత్రికులకు ప్రయాణము చాల కష్టముగానున్నది, రోడ్డులేదు. ఈ 18 మైళ్ళున్నూ, మహారణ్యము. ఈరోడ్డు తయారైనయెడల ఆబాలగోపాలమున్నూ, అపర కైలాసమనబడు శ్రీశైలమహాక్షేత్రమును దర్శించి తరింపగలరు. దీనికి బహుధనం కావలసియున్నది. ఔదార్యసంపన్నులగు దాతలు యీ మహా కార్య మునందు ప్రాముఖ్యతను గుర్తించి పూర్తి సహా యమువేసి యీ ఉద్యమమును జయప్రదముగా నెరవేర్చగోరుచున్నాము.

(1) ఈదర వెంకట్రావుగారు (ప్రొప్రైటరు, వెంకట్రామా అండ్ కో, బెజవాడ) (2) దోనె పూడి వెంకటరమణమూర్తి (అధ్యక్షుడు శ్రీశైల శిఖరేశ్వర అన్నసత్రము) కంభం - కర్నూలు (3) పోలిశెట్టిగోవిందరావుగారు Banker Ellore. (4) పాలుట్ల ఫాలంకయ్యగారు, గుంటూరు.

## రైతుపంచాంగం

— గమనిక —

గురువు అతిచారము శనివక్రము ఇదువులకి మష్టమకము ఫలం = ప్రపంచము సర్వవిధముల పరస్పర విషమపరిస్థితి, గోదరముగుమ=

ఏప్రెల్

30 శని విదియ, పగలు 2-58 గం॥ వరకు

మేనెల

1 ఆది తదియ పగలు 3-24 గం॥ వరకు
2 సోమ చవితి, పగలు 3-21 గం॥ వరకు
3 మంగళ పంచమి, పగలు 2-46 గం॥ వరకు
4 బుధ షష్టి, పగలు 1.44 గం॥ వరకు
5 గురు సప్తమి, పగలు 12-16 గం॥ వరకు
6 శుక్ర అష్టమి, పగలు 10.29 గం॥ వరకు

ఏప్రేల్ 27 తేది ఉదయం, 6.0 గం॥లకు భరణికార్తె ప్రవేశం-

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.


## వరుడు కావలెను.

ఇరువదిఒక్క సంవత్సరములు వయస్సుకలిగి, రూపవతియూ, ఆరోగ్యముగల బలిజవితంతువును వివాహామాడుటకు వరుడు కావలెను. నెలకు 40/- రూపాయలకు తక్కువలేకుండా సంపాదించగలిగి 35 సం॥ల లోపల్ల వుండవలయును. యే కులము నకు చెందిన హిందువుడైననూ పరవాలేదు. గుణ వంతుడైతే చాలు. అని నెల్లూరు పప్పు వెంకటేశ్వరులుగారు తెలుపుచున్నారు.



# కామినియాసూనె [రిజిష్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుత మైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అంద మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—



# ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసులను ఆనందము నొందుడు.

సువాసన దోసగుటయందు అసమానప్రఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలవెల్ల ఘుమఘుమ మనోహరవాసనను వెదజల్లును.

స్వచ్ఛమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

# గనోక్వైల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

## కథ

# నుడిగుండం

శ్రీ పులుగుండ్ల రామకృష్ణయ్య

**గతసంచికలో గడచినగాథ**

వెంకట్రామయ్యభార్య నరసమ్మ, మొంతెడు గింజలకు పూరంతాతిరిగి, బయలుకోలక్క, కన పాద్దుల్లోవుండే ఆ యిల్లాలు పచ్చుల్లోమాస్తూ, కూలికి, పాపయ్యకుప్పదగ్గరికి కూలోళ్లకు నూరు దుత్తులోలోయింది. అక్కడ నొప్పులుతగిలాయి. చాంట్లో కూలంతగిలింది. యీ విషయం నాయన వెంకట్రాముడితో చెప్పటానికి కొడుకు చెంచయ్య పరుగెత్తుకొచ్చాడు.

యీ మాటల్తో వెంకట్రావుడు చేలన కూల బడ్డాడు. ఇంతలో వీధి తిరుగుల్నుంచి నరస మ్మను ఒంచెట్టుకొని మంచంలోపండబెట్టి యింటికి తీసుకొస్తున్నారు. చెంచయ్య మావాడు... 'నాయనో అమ్మనుతీసుకొస్తుండారు..' అన్నాడు.

వెంకట్రావుడు అదుర్దాగాలేచి యెదురుగా బోయి అయ్యో యిట్లుండదిఅన్నాడు యేడుస్తూ.

యేడవకోక పరవాలేదులే వెంకట్రామయ్య అన్నారు తీసికొచ్చినవాళ్ళు.

యింకేంవుండదయ్యా గుండెతగిలినపాలు... బతికిస్తాయ్యా అని పెద్దపెట్టుగా వెంకట్రావుడు ఏడుస్తున్నాడు. ఇంతలో కవాకికిపోయినబిడ్డలు కూడ యింటికొచ్చారు...అమ్మనుజూచి అందరు యేడవటానికిమళ్ళారు.

నరసమ్మను ఆ గుడిసెలో పండబెట్టారు... నొప్పల్తో ఒకేబాధపడ్తాంది...పైన గుండెతగిలిన మనిషాయె. ఒకటే అరుపులు...యేడుపులు... ఆ అరుపులు విన్నప్పుడంతా వెంకట్రాముడినరాలు రొమ్ములో బలాత్కారంగా తెంపుతున్నట్లు బాధ పడ్తున్నాడు.

కాసేపటికి మంత్రసాని పోలమ్మ బయటికొచ్చింది. "అమ్మా పోలమ్మ యట్టుండది"అని వెంకట్రావుడు అడిగాడు. "అయ్యొయ్యో నన్నుంచిగాదు"అనింది.

'అయితే యట్టమ్మా పోలమ్మా'అని గద్గదంగా అన్నాడు వెంకట్రాముడు.

ఆసుపత్రికి దీసుకపోవాల్సిందే.

"యాడ ఆసుపత్రి, యాడ మనూరు దగ్గిరదాపు గాకపోయినే, 20 మైళ్లు యెట్ట యీఅమ్మని దీసుకపోయ్యేదమ్మా" అని యేడ్చాడు వెంకట్రాముడు.

ఆ వూరినుంచి నెల్లూరికి అమెరికన్ ఆసుపత్రికి రావాలంటే 20 మైళ్లురావాల. రోడ్డుకూడాలేదు. వూళ్ళోనుంచి 6 మైళ్లు కయ్యలు - కాలువలు దాటుకొని రోడ్డుమీదికిరావాల... నొప్పులుబడే మనిషిని ఎట్టతెస్తారు...? కననన్నాకవాల లేదా నాల్యావన్నా చావాల అంతే వీళ్ళగతి......

పోలమ్మ ఒకసారి లోపలికిబోయి మళ్లివచ్చి, "వెంకట్రామయ్య ఏదన్నా గుడ్డుంటేయీ..... ఆఅమ్మి గుడ్డలంతా రక్తంతో తడిసిపోయినాయి తీసయ్యాల" అని అనింది.

వెంకట్రావుడి సైపంచినాడు. పోలమ్మ పారబట్టింది. చినగని తావులేదు...వాడి హృదయంలా అంతా చీకీ, పగిలి పోయివుంది పంచంతా ...బిడ్డలు కసవులల్లోను ముసలివాడు రోగిష్టివాడు గోచిపెట్టుకొని, చెలుపట్టలు కప్పుకొని పడున్నారు...

ఇయగుడాసంతా వెంకట్రామున్ని తెక్కినాళ్ళు గాని యీ తప్పెవరదని అనుకొనేటిక్కలేదు...

ఈపిల్లపనికొందుకు రావాలని ఒకరు. 'ఊళ్లోకి కటలానికిపోతే' పట్టెడు మెతుకులు దొరకళ్ళూఅనే వాళ్ళు కొందరు. హృదయంలేని రాతిబొమ్మలంతా ఒకహోటచేరి వాగుతున్నారు వాళ్ళిష్టం వచ్చినట్టు...నరసమ్మ మొంతెడొల్లు అడిగితే లేదు పొమ్మన్న అమ్మలక్కలు నీతివాక్యాలు చెప్తున్నారు. చెంచయ్య యిక్కడికోబోయి ఒపాతచీర దెచ్చి మంత్రసాని పోలమ్మదగ్గరిచ్చాడు రహస్యంగా. మంత్రసాని మాటలుజూస్తే పిండం బయటపడేటట్టు లేదు. ఒకరు ఆ సు ప త్రి కి బొమ్మంటె యింకొరు యెండుకంటె యిలాగే కాలహరణమౌతూంది. సైటాలయింది. ఇంతలో పక్కవీధినుంచి ఎవరో "పట్టుకోండి దొంగదొంగ చీర దొంగ పట్టుకోండి పట్టుకోండి" అని అరుస్తు పరుగెత్తుకొని వచ్చారు వెంకట్రావుడి యింటిమీదికి. యిక్కడున్న మూకా అంతా "యిక్కడదొంగ పట్టుకోండి పట్టుకోండ"ని వాళ్ళు అరచారు.

ఇంతలో చలవయ్య అక్కడికేవచ్చాడు.

వెంకట్రావుడి కొడుకేడి. దొంగ ముండా కొడుకు. మా చీరదొంగలించాడు.

ఏ యంకట్రావుడయ్యా?

"నీ కొడుకేనయ్యా! మాయింట్లో చీర దొంగిలించుకొని పరుగెత్తాడు... అక్కడ నొక్కపాయనే పరికేస్తును," అని పళ్లుగొరికాడు...

అయ్యో మావాడు యీస్టావున్నాడే...

"యిక్కడికొస్తే యిక్కడుండక యట్టబోతాడు...ఏడికి?" 'యిక్కడా దొంగవెధవ...' ఇంతలో చెంచయ్యను పట్టుకొచ్చారు...ఆపట్టుకొచ్చినాయన బ్లాకు మార్కెటులో 500/-వంతున వడ్లు అమ్మే ఆసామి ... చెంచయ్యను అందరూ కొట్టారు తలాఒదెబ్బ. పగిలినదెబ్బలు రక్తం కారుతున్నాయి.

వెంకట్రావుడు ఒలిసేతుండేలా, ఒళ్ళంతా చెమటతో తడిసి నిలబడ్డాడు.

వాళ్ళమ్మ నరసమ్మ ఓమూల అరుస్తుంది నొప్పల్తో. ప్రతి అరుపులో వాణ్ణి కొట్టొద్దని, నాకోసం తెచ్చాడని, వాడిదేం తప్పులేదయ్యా అని అరుస్తుంది. యెవ్వరికి ఆమాటలు వినబళ్ళేదు. అందరూకలసి మునసబుదగ్గిరికి చెంచణ్ణి లాక్కోబోయారు... గ్రామమునసబు గడియారం పోంగొట్టుకొని, అది వాడేదొంగలించాడని తీర్మానించారు. మునసబు విచారిస్తూ కోపంవచ్చినప్పుడల్లా కంచెతో కొడ్తున్నాడు... వూళ్ళోబోయిన చిన్నచిన్న దొంగతనాలంతా చెంచడుమీద పెట్టారు...

ఇంతలో వెంకట్రామున్ని పిలిపిస్తే మునసబు ఇంటికి వెళ్ళాడు. మరికాసేపటికి పెళ్ళాంచచ్చిందని ఎవరోవచ్చి చెప్పారు......

బిడ్డ కిందపడి ఏడుస్తూంది...తల్లిని చుట్టుకొని కూనగుయిజా వర్నాలు పెట్టి యేడుస్తున్నారు.

వీళ్లను బ్రతికినన్నాళ్లు నిలువనీడలేకుండా మాడ్చాలేనని, ఎవరన్నా మాస్తే తిడ్తారేమోనని సిగ్గుపడి, వాళ్ళను చూస్తూ వుండటానికి ముఖం చెల్లక పూరిమాటున దాక్కొడు సూర్యుడు.

ఆమ్యోపాపం: యీదరిద్రులకు దీపంకూడా లేక కాకేపట్లో మాయమయిపోతే తల్లినన్నా మాస్తారే బిడ్డలుటని అనుకుంటూ అడ్డంవచ్చె మేఘాల్ని తప్పుకొంటూ పాడావడిగా చంద్రుడు పరుగుతో వస్తున్నాడు. కాని ఊర్లో మహారాజుల మిద్దెలు కావష్లోజిలాగా టీదల్తో మెంచేశాయి.

వూర్లో పంచాయితీ బోర్డు రేడియోలోనుంచి కాటుక్కాత్తుగ్గా మాటలు వినిపిస్తూన్నాయి. ఎవరని విచారిస్తే మద్రాసు నుంచి ప్రొహిబిషను దెబ్బో గ్రామోద్ధరణాన్ని గురించి మాట్లాడుతున్నారని అన్నారు.

---

### నెల్లూరుజిల్లాలో
## గాంధీ స్మారకనిధి వసూళ్లు

ఈనెల 14, 15 తేదులలో గ్రామాలలో శ్రీ తేటూరు సుబ్బరామరెడ్డి, తిక్కవరపు రామిరెడ్డి ప్రభృతులు సంచరించి వసూలుచేసిన మొత్తాలు. యల్లయపాళెం పంచాయితీబోర్డు 116; బెజవాడ గోపాలరెడ్డి 1116; జక్కా బలరామరెడ్డి 300; జక్కా శేషమ్మ 100; ఇసనాక లక్ష్మీనర్సారెడ్డి 25; ఇ. వేణుగోపాలరెడ్డి 50; మేనకూరు వరదారెడ్డిసోదరులు 600; బెజవాడ వెంకటకృష్ణారెడ్డి 100; బెజవాడ ఆదినారాయణరెడ్డి 100; విడవలూరు పంచాయితీబోర్డు 300లు. మొత్తం రూ 2807.

వరగలి వి. శ్రీనివాసులురెడ్డిగారి ద్వారా వసూలయినట్లు తెల్పినవి:- లింగారెడ్డి వెంకటరెడ్డి 116; యరటపల్లి సుబ్బరామరెడ్డి 116; మామిడి పంచాయితీబోర్డు 116; దువ్వూరు వెంకట్రామరెడ్డిగారు 50; దువ్వూరు పాపిరెడ్డిగారు 116; సన్నపరెడ్డి సుందరరామిరెడ్డి 50; డాక్టర్ కె. సుబ్బరాయుడు 20; కేసారెడ్డి ఆదినారాయణరెడ్డి 15; వేగూరు వెంకటసుబ్బారెడ్డి 15; వేగూరు సుబ్బరామరెడ్డి 10; మనుబోలు ఆదినారాయణరెడ్డి 10; పెనగాలూరు సుబ్బరాయాచారి 10; రావమల్లి వీరయ్య 15; యస్. సుబ్రహ్మణ్యం 1 మొత్తం 669 రూపాయలు.

'జమీన్ రైతు'పుద్యోగవర్గం 50 రూపాయలు.

**కుష్ఠు * బొల్లి**

అన్ని రకముల కుష్ఠులకు - బొల్లి వ్యాధులకు ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి—

మా ఔషధరాజములే:

కేటలాగులు - రోగ్యతాపత్రములు ఉచితము.

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)

H.O. గోపాలపురం.

(వయా) తణుకు - తూ॥ గోదావరిజిల్లా.

—: బ్రాంచిఆఫీసులు :—

(1) నెల్లూరు-రాప్రువీధి (2) విజయవాడ-గాంధీనగరం (3) సికిందరాబాద్ - 3560, కింగ్స్ వే (4) వాల్తేరు-R. S. (5) బరంపురం-దేశబాహు వీధి (6) కటక్-బక్సిబజార్ (7) ఫైజాబాద్ (U. P-)




**పక్షవాతమునకు**

**PARALYSIS CURE (REGD)**

మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి విముక్తులనుచేస్తుంది. రిగులుపడవలసినపనిలేదు వారం మందు రు 7-0-0

డాక్టర్ బొమ్మా శేషయ్య.

(పక్షవాతస్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.



**శాస్త్రీయమైన**

**భృంగామలకతైలం**

కల్యాణశమము — నెల్లూరు

**—ధాతువృద్ధికి—**

★ ఆనందరసాయనము

★ సీసా 1-కి రు 5-0-0 లు

పి- ఆర్- గోపాల్ బ్రదర్సు.

ట్రంకురోడ్డు—నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి **పక్షవాతనివారణౌషధము**

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కుదిరివాతం, నమ్ము, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములనే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కార్జవానిపీది - నెల్లూరు

మా పాకిస్థాన్ జాబు

# ★ కరాచీలో మైనా బజారు ★

[జమీన్‌రైతు ప్రత్యేక విలేఖరి.]



"మైనాబజార్" అంటే యేమిటో జమీన్‌రైతు పాఠకులకు చాలమందికి క్రొత్తగా వుంటొచ్చు—

అక్బరుపాదుషా గొప్ప కళారాధకుడు. ఆయనకు ఒంటే వహాయిష్టం. ఆయనకాలంలో స్త్రీలకోసం, స్త్రీలచేతనే, స్త్రీలతోకూడిన బజారు (సంతె)లు ఏర్పాటుచేయబడేవట. ఆ సంతెల్లోకి మగవారు పోడానికిలేదు. ఒక్క అక్బరుమాత్రమే పోవచ్చు. ఆయన యెవ్వరికీ తెలీకుండా, స్త్రీ (మారు)వేషంతో మైనాబజారుకు వెళ్లేవారు. ఆ బజారులో ఒకదినం అక్బరుచక్రవర్తి ఒక రాజపుత్రకన్యతో పోకిరితనంగా రిమాహాలాడాడట. ఆమె రాజపుత్రకన్య—ఒంట్లో వుంకేది రాజపుత్రి నెత్తురు—కాబట్టీ యీమాటకు ఓర్చుకోలేకపోయింది. బొడ్లో దాచుకీపి అక్బరుమపొడువబోయింది. దానితో అక్బరు వెంటనే "అమ్మా" అని సంబోధించి ప్రమాదాన్నుండి తప్పుకున్నాడట. అప్పటినుండి అక్బరు పరిపాలనలో మరలా "మైనాబజారు" తెరిచిందిలేదని కొంతమందిచరిత్ర కారులుచెబుతారు.

ఆత్మీమాంద్యపు కష్టపురోజులైనా - సంతెలోపలికి పొయ్యేందుకు మనిషికి రూపాయి టిక్కెట్టు పెట్టారు. కరాచీపట్టణమంతా అందులోనే వున్నదికదా! లోపలికి వెళ్ళేందుకు టిక్కెట్టుకొనుటకు యీ వాలుకులోలాలుగూడా షుమారు 3 ఫర్లాంగుల పొడవు 'క్యూ' (వరుస)లో నిలబడేవాడిని. గంట, గంటన్నరకుగాని వాకంతుదవ్వేదికాదు.

## నేనాడ చూచింది ?

సింహద్వారం దాటిన తోడనే మొదటి దుకాణం 'పూలపిల్లలది'. ఈఅంగట్లో కరాచీ పట్టణంలోని మంచి రూపవతులైన పెద్దింటి పిల్లలు పూలమ్ముతుండినారు. రైలుప్లాట్ ఫారం మీద 'చుట్టాబీడీ సిగరెట్' అమ్మే కుర్రోళ్ల మాదిరి పూవులనమ్మకాల. ఇదీ వాళ్లపని. పెషావరు పన్నీరు పూవుగాని, లాహోరు మల్లెపూవుగాని—ఒకటేదీపి సంతెలోనికి వచ్చిన ప్రతి ఒక్కరికి యిచ్చి రూపాయ రెండురూపాయలు రెడ్‌క్రాస్‌కు యివ్వమని తిగులుతున్నారు. నేను ఆయంగటిముందు పోతుండగా పంజాబీ దిరుసులో వున్న ఒకయువతి వచ్చి ఒకపన్నీరు పూవును



నాకోటు (Button whole) బత్తానుకు గుచ్చింది. నేను కృతజ్ఞత సూచకంగా మెల్లగా నవ్వుతూ (నామనసులో గెలుపొందినవానివలె) అవతలకు జారుకుంటూవుంటిని. ఇంతలో ఆయువతివచ్చి నాఎడమచేతిని గట్టిగా పట్టుకొని రెడ్‌క్రాస్‌కు యేమన్నా సొమ్ముయివ్వమని అడిగింది.

"నేనెంత యివ్వుకోవాలి?" అని తెలివితక్కువగా అడిగాను.

"మీ రెంత యివ్వుకోగలిగితే అంత"

ఆజక్క కోజాపువ్వుకు రెండురూపాయలిచ్చాను. తెలివితక్కువగా.

మూడోరోజు ఆ పూలంగట్లో సాయంత్రం 8-30వరకు. అమ్మినాగూడా చాలతక్కువమ్ముడవ్వింటట ఆదరంలేని అమ్మాయిలను ఆఅంగట్లో వుంచినందువల్ల-అదినం. వెంటనే అపిల్లలకు బదులు అందకత్తెలను వేసినందువల్ల మరునాడు పూవులమ్మకం విపరీతంగా పెరిగిపోయిందట.

'మైనాబజారు' అంతా స్త్రీలే. అందమంతా అందులోనే వుండింది. అమ్మేవాళ్లంతా యువతులే-కొనేవాళ్లుగూడ చాలవరకు యువతులే. పాకిస్థాన్‌లోఉన్న ఇతరదేశీయుల రాయబారుల ధర్మపత్నులు, వారి ఆఫీసుల్లోని స్త్రీ ఉద్యోగులు వారివారి దుకాణములను వారే యేర్పాటు చేసినున్నారు. అన్నిటికంటె గ్రీసుదేశస్థులఅంగళ్లు ఆకర్షవంతంగా వుండినవి - వారి రంగురంగుల అందమైన వుడుపులవల్ల. అమ్మకపుటేబిలుముందు 5 మంది గ్రీకు యువతులు వుండి - మృదుమధురంగా ఇంగ్లీషులో మాట్లాడారు. వారి దుకాణానికి వెళ్లిన ఎవరుగూడా వుత్తచేతులతో తిరిగిరాలేదు.



వచ్చేవే.

'ఏదో ఒకటి మావద్దకొనండి'-అన్నది జమీన్‌రైతు విలేఖరితో.

'మీవద్ద యేమున్నదమ్మా'-జమీన్‌రైతు విలేఖరి.

ఆయువ ఆడవారికి పనికొచ్చే వస్తువులను చూపింది.

'నాకు పత్నిలేదు-క్షమించండి' అన్నాను.

'ఈచిత్ర (రంగుల) పటాన్ని కొనుక్కోండి'

"నేను కొందికుణ్ణి - యిల్లులేదు"



ఇంకను ఫ్రెంచి, యునైటెడ్ కింగ్‌డంమ్, స్విస్, ఇటలీ, బెల్జియం, ఈరాన్ మున్నగు దేశరాయబారులు వారి స్త్రీ ఉద్యోగులచే దుకాణాలు యేర్పాటుచేశారు.

'జమీన్‌రైతు' విలేఖరి తర్వాత ఇరాన్ దుకాణానికి వెళ్లాడు. అమ్మకపుటేబిలుముందు వున్న యువతి 'యేదో ఒకవస్తువుకొను' మని బ్రతిమాలింది - కాని అక్కడ వుండిన వస్తువులన్నీ ఆడవారికేపనికి



అక్బరుతర్వాత షాజహాన్ చక్రవర్తి యీ 'మైనాబజారు'లను ఏర్పాటుచేసేవారట. వారి తర్వాత యీ సంతెలను యేరాజాగాని యిక్కడా యేర్పాటుచేసినట్టులేదు.

ఇది - యీ 'మైనాబజారు' పూర్వపుకథ. కినిచే మొన్న పాకిస్థాన్‌లో నెంబియాకత్ అలీఖాన్ రెడ్‌క్రాస్ సహాయార్థం ఏర్పాటు చేసింది—

నా జీవితంలో నేను చాలాచాలా - గొప్ప గొప్ప - ఉత్సవాలు, సంతెలు, సభలుచూచాను. కాని సర్వసుముఖాపముగల్గ యింతపెద్ద సంతను - అందులోనా స్త్రీలసంతెను నే నెన్నటా చూడలేదు—

ఈ "మైనాబజారు" ప్రజలకోసం 5 రోజులు తెరిచారు. నేను వరుసగా 4 రోజులు వెళ్ళాను.

## పొన్నూరు కలంపోట్లు

### అరక

"సుభోజ్జయం కలగాలీ మీకూ,వూరూఅంతా బాగుంటాదీ, బోర్డూ డబ్బూ పోయేనండీ, సర్లూ దర్లేకూలీలోనూ, భాగం సాయిబుకున్నదిస్వామీ, పీహా యిప్పుడు కొనరూలేండీ, చెడ్డాగోలామాస్తే మీదీ, నిజము చెప్పా గుడ్డాయియ్యా, డుబుక్ - డుబుక్"—

అన్నాడు బుడబుక్కలోడు పొద్దున్నే. దీని భావమేమి?

*** *** ***

యెండాకాలంలో రోడ్లదుమ్ము అణచేందుకు నీళ్లుపోసేందుకి రు 450 లు శాంక్షను చేసినందుకు పొన్నూరు పంచాయితీబోర్డును అభినందించవలసిందే. దుమ్ము కొట్టే సత్యము.

** ** **

'తిక్కన్న'గారి సన్మానాంతరం 'కవిబ్రహ్మ' గారికి పోటీసన్మానం అని అంటున్నారు. యీ పోటీ పూర్వపుపోటీలను తలెత్తనీయదుగదా?

సెబాస్ కవిబ్రహ్మ! పోటీసన్మానంలోకూడా మనదే సైచేయికావాలి-విమానంగుండా పుష్పాలు వర్షింస్తే మాశాగుంటుంది.

అభిశస్య అభిశంబలం అన్నారుగా మరి.

** ** **

ఒకమిల్లు పాలిషుబియ్యం స్టాకు బయటికి రాకపోవడం. అందులోని డాబాలో ధాన్యసేకరణ ఉద్యోగిఒకరు వంటరిగా కాపురం వుండబట్టేనని చెప్పేది వాస్తవమేనా?

*** *** ***

జిల్లాబోర్డు పి. వి. మార్పుదల అయినాక ఆ వాతావరణంలో ఒకపార్టీ విధానానికి కొంత ఆశాభంగం కలిగిందనడం వాస్తవమే—అందులో ముగ్గురు రెడ్డిపుంగవుల నియామకం ఈనెలారంభం నుండి మహా తలకాయనొప్పిగా వుందట.

అయినప్పటికీ ఒకవర్గానికి కొంతమేలుగావడం విశేషమే.

అయినా బాపట్ల తెనాలితాలూకా రాజకీయ వాతావరణానికి చోటులేకపోవడం, కేవలం లక్ష్మీకటాక్షంమీదే దృష్టి నిలపడం - వుపాధ్యాయ బృందానికి సంతోషదాయకంగానే వుంది.

సుబ్బారావుబావా! దీనిమీద పెద్ద సంతకమా? చిన్న సంతకమా? అనే అధ్యాయం కోజాలు పోయినవేమో!

*** *** ***

బ్లాకు మార్కెటు తాలూకు యినుము స్టాకు బయట పడటంతో గుండెలలో రైళ్లు పరుగెత్తే ఆఫీసరును పంట్నప్తి పరచడానికై చేసిన ప్రయత్నాలు విఫలంకాగా రాబోయే ఆవాంతరానికి మార్గాతరం అన్వేషిస్తాయుండే సాహుకారుకళ్లకు కోడాయన సలహా వుపకరిస్తుందా? యేమో కాలంకర్మం కలిసిరావాలిగా!

---

### బందరు డి॥ ము॥ కోర్టులో

**S. C. 521/44 E. P. 199/49.**

మల్లాప్రగడ గోపాలకృష్ణమూర్తి — వాది

అలపర్తి గోపాలస్వామి — ప్రతివాది.

యీనెంబరు ప్రతివాదికి సెల్ నోటీసు నిమిత్తం 7-5-49 తేదికి వాయిదావేసినారు ఏమయినా అక్షేపణలున్నయెడల సదరు తేదీన పగలు 10 గంటలకు సదరు కోర్టులో హాజరయి తెలుపుకోవలెను. లేనియెడల యెక్సుపార్టీ వుత్తర్వులు ప్యాస్ చేయుదురని ప్రచురపరచటమయినది.

(సం) మండల శ్రీనివాసరావు,

అడ్వకేటు.

# శ్రీ కస్తూరిదేవి విద్యాలయ వార్షికోత్సవము

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ చతుర్దవార్షికోత్సవము 26-4-49 సాయంకాలము 5-30 గంటలకు పాఠశాల ఆవరణమందు మద్రాసు ప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి గౌ॥ శ్రీ మాధవమీనన్ గారి అధ్యక్షతక్రింద జయప్రదముగ జరుపబడినది. సభకు పురప్రముఖులు అనేకులు హాజరైరి.

విద్యాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డిగారు గౌ॥ శ్రీ మాధవమీనన్ గారిని సభాధ్యక్షులుగా నుండమని కోరిరి. పాఠశాల బాలికల ప్రార్థన కంఠమాధుర్యంతో సభ ప్రారంభింపబడినది.

## నివేదిక

కమిటీ కార్యదర్శి శ్రీ బెజవాడ పట్టాభిరామిరెడ్డిగారు పాఠశాలనివేదికను సమర్పించిరి.

ఈ విద్యాలయం స్థాపించినదిమొదలు ఇప్పటివరకు జరిగినపని, ముందుచేయబోవుపని, ఆర్థికవిషయములుగూర్చి వెల్లడించిరి.

విద్యాలయమునందు ప్రస్తుతము 300 మంది బాలికలున్నారు. ఆంధ్రదేశములోగల ప్రభుత్వ కమిటీ పేరొందిన బాలికల పాఠశాల యిదియొకటే. పాఠశాలకు సంబంధించిన ఒక హాస్టలుకూడ యున్నది. ఈ హాస్టలునందు యితర పాఠశాలలోచదువు కొందరు బాలికలుకూడ వున్నారు. విద్యాలయమునందు లలితకళలు, నేర్పించబడుచున్నవి. ఈ సంవత్సరము హోము సైన్సు శాఖకూడ నెలకొల్పబడినది. పాఠశాల అభివృద్ధికిగాని, నూతన కట్టడములు వసతిగృహము లకుగాని నిధులు అవసరము. జిల్లాలోని పలువురు దాతలు విరాళములిచ్చియున్నారు. ఇంకను యివ్వనున్నారు. ఇట్టి అభివృద్ధి పొందుచున్న సంస్థను పోషించుభారము ప్రజలమీదయున్నది. ప్రభుత్వముకూడ తగిన ధనసహాయము యిచ్చుచున్నది. అయినప్పటికి పురోభివృద్ధికి చాలినంత ధనములేదు. ప్రజలు తగురీతిని సహాయముచేయుమని హెచ్చరించిరి. తరువాత గౌ॥ శ్రీ మాధవమీనన్ గారు మాట్లాడిరి.

## శ్రీ మాధవమీనన్ గారి ఉపన్యాసం

తనను యీ సభకు అధ్యక్షత వహించమని కోరినందులకు కృతజ్ఞతా పూర్వక వందనములు సమర్పించుచున్నాననియు, ఇట్టి వున్నతాశయములతో నడిపించుచున్న సంస్థలు అభివృద్ధిచెందవలయుననియు ఆశించిరి.

ప్రస్తుత కాలములో దేశములో మార్పులు వచ్చినవి. మనదేశ పితామహుండు చనిపోయినాడు. ఆయన బ్రతికివున్నంతకాలము మనము ఆయన అనుచరులమని చెప్పుకొనుచు ఆయనబోధించిన సూత్రములప్రకారము నడుచుకొనక ఆయనను మనలను పోషగించుకొన్నాము. ఆయన చనిపోయినప్పటికూడా ఆయన సద్దాంతము లను అనుసరించుచున్నామని చెప్పుకొనే అందులకు వ్యతిరేకముగా ప్రవర్తించుచున్నాము. ఇట్టిస్థితి దేశమునకు క్షేమముగాదు. మనశక్తికొలది వంచనలేక నిజమైన కార్యపద్ధతిని నడుచుకొనవలెను. ఈ పాఠశాలవంటి సంస్థలు ముందు దేశముయొక్క అభివృద్ధికి కారణభూతులగు తల్లుల తరిఫీదు చేయు స్థానములు. కావున సరియైన శిక్షణగరపుట అత్యవసరము శ్రీ కనకమ్మగారుచేయు సేవ అతి శ్లాఘ్యమైనది. దేశమునందు సేవచేయువారిసంఖ్య చాలకలదు. అయితే నిజమైన సేవచేయువారిసంఖ్య అతిఅల్పము.

పరిభుత్వ పోషణక్రింద యిందు పట్టిదైన మద్రాసులో నున్నవి. అందులో సుమారు 1000 బాలికలు వున్నారు. వీరందరు 14 సంవత్సరములకులోబడినవారే. వారినేరముచేసినందుకు మేజస్ట్రీటులచే శిక్షవిధింపబడి యీసంస్థలకు 1 సంవత్సరకాలము లేక 3 సంవత్సరములకాలము శిక్షణకు పంపబడుదురు.

పరిభుత్వమే వారికగు ఖర్చులను భరించుచున్నది. అచటఅన్ని రాష్ట్రములబాలికలువున్నారు. వారిశిక్షణకాలము పూర్తికాగానే యీ సంస్థలాంటివి ఆంధ్ర బాలికలపైనను తమశిక్షణక్రిందకు తీసుకొనినయెడల చాల వుత్తమమనియు, అందుకు కలుగు ఖర్చు ప్రభుత్వము యిచ్చుననియు నుడివిరి



అదిగాక, క్రిస్టియను బాలికలను సామాన్యముగా మిషనరీ సంస్థలు పోషించుచున్నవనియు మనము కూడ అదేమాదిరి హిందూ బాలికలవిషయం తగిన శ్రద్ధ చూపింపవలెనవసరమనియు హెచ్చరించిరి.

ఇదిగాక ప్రతినెలలోను ప్రభుత్వ వైద్యశాలల యందు అయిదు ఆరుగురుహిందూ అనాథశిశువులు ప్రసవింపబడుచున్నారని. మిషనరీ సంస్థలే తీసుకొని పోషించుచున్నారనియు చెప్పిరి.

ఈసంవత్సరము తాను ఈవిషయములో వుత్తరప్రత్యుత్తరములు గావించితిననియు శ్రీ కస్తూరిబా మెమోరియల్ కమిటీవారు శ్రీమతి సౌందరి రామచంద్రన్ గారు అయిదుగురు శిశువులను తమ ఆశ్రమమునకు తీసుకొనిరనియు అదేవిధముగాకొన్ని సంస్థలు వీరి వుద్ధరణకు పూనుకొనుట ముఖ్యావసరమని సెలవిచ్చిరి.

బాలికలకు విద్యగరపుటను గూర్చి మాట్లాడుచూ గ్రామ్యవ్యాధులు భార్యలన్న తనకు చాల భయమనియు, బాలికలకు తమ పురోభివృద్ధికి తగు విద్య శిక్షణ గరపవలయునని హెచ్చరించిరి.

కార్యదర్శిగారు నివేదికలో ప్రస్తుతం యీ స్కూలులో మగ వుపాధ్యాయులు వున్నారనియు తగిన స్త్రీలు దొరికిన వెంటనే వారిని పంపించి అందరు స్త్రీ వుపాధ్యాయినులే వుండులాగున యేర్పాటు చేస్తామనియు సెలవిచ్చిరి. అందులకు నేను వ్యతిరేకుడను. బాలికల పాఠశాలలో మగవారు వుపాధ్యాయులుగ బాలుర పాఠశాలలో స్త్రీలు వుపాధ్యాయినులుగ వుండుట చాల మంచిది. యోగ్యములని శ్రీ మాధవమీనన్ గారు నుడివిరి.

స్కూలుకు నూతన కట్టడములను గూర్చి మాట్లాడుచూ, కట్టడములమీద ధనము వ్యయము చేయుట తనకు యిష్టము లేదనియు పూర్వ ఆచారముల ప్రకారము తరగతులను బయట చెట్ల

—తరువాత 7 వ పేజీలో

# మైకాగనులు, మైకావేస్టు ఏలం

★

## నెల్లూరు సబార్డినేటు జడ్జికోర్టు

అసలు నెం 41 of 48 రు

అదూరు రామసుబ్బమ్మవగయిరాలు ... —వాదులు.

ఆదూరు సిద్దయ్యవగయిరాలు .... —ప్రతివాదులు.

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా తోకపల్లె కోత్రియములో వాది ప్రతివాదులకు హక్కుగల షెడ్యూలుదాఖలా గనులు కొలుపున్న — వేస్టుగుట్టలు విక్రయించుటకున్న నే 8-5-1949 తేది ఉదయం 8 గంటకు నెల్లూరు రాయజీవీధిలో రిసీవరు ఇంటివద్ద బహిరంగవేలము జరుగును.

## — షరతులు —

(1) కవులు క్లుప్తకాలము 5 సంవత్సరములు.

(2) పాటపెట్టు ప్రతివారును ముందుగా రిసీవరుగారివద్ద రు 100-0-0 లు ధరావత్తు కట్టి పాట పెట్టవలయును.

(3) పాట ఖాయపడిన వెంటనే పాట మొత్తము ప్రథమ సంవత్సరములో మొత్తం ½ వంతు కట్టి రసీదు పొందవలయును.

(4) మిగత ½ వంతు మొత్తము 15 రోజులలోగా రిసీవరువద్ద చెల్లించి Lessee ఖర్చులతోటి రిజిష్టరు పులు మంచ్చెలికాలు వ్రాయించుకొనవలయును.

(5) మిగతె నాలుగుసంవత్సరములు, ప్రతిసంవత్సరం ప్రారంభమునకు ఒక నెలముందు Lessee-lessor కు సంవత్సరము లీజు మొత్తము పూర్తిగా చెల్లించి క్రమమైన రసీదుపొంది గనిపనులు జరుపుకొనవలయును. అట్లు ఏసంవత్సరంగాని క్రమంగా చెల్లించనియెడల Lessee కి ఏలాటినోటీసులేకనే Lessor, లీజురద్దుచేయుటకు అధికారము కలిగియుండవలయును.

(6) లక్సీగా పనులు వదులుకున్నతర్వాత 3 నెలలువరకు తనసామాన్లు - సరుకులు - షెడ్లువగయిరాలు తీసికొనిపోవుటకు హక్కుగలదు.

(7) లీజుకాలము 5 సంవత్సరములలోగా యెప్పుడైనా సదరుగనులలో Lessee సరుకులాభ నష్టంవిర్పడేయెడల సంవత్సరము ప్రారంభమునకు ఒకనెలముందుగా Lessor కు Lessee నోటీసిచ్చి వదలుకొనుటకు అధికారంకలిగియుండవలెను.

(8) సదరుగనులలో రాబడు యావత్తుమైకానుమాత్రం ప్రతినెలలో 1.వ తేదీ మొదలు 5 తేదీలోపల రిసీవరువల్లగాని, వారివల్లనియమింపబడు యేజంట్లవల్లగాని పర్మిటు పొంది సరుకును తీసుకొని పోవలసినదేగాని స్వయముగా తీసుకొనిపోగూడదు.

(9) కొలుఆఖరున Lessee గనులను మంచిస్థితిలోనిట్టి Lessor స్వాధీనపర్చవలెను.

(10) వేస్టుకొన్నవారు సగము మొత్తము యేలము ఖాయపడినప్పుడే చెల్లించి మిగత సగము 15 రోజులలో చెల్లించవలెను.

(11) ఏలంనకుసంబంధించిన ప్రతివిషయంలోను రిసీవరుగారికి సర్వాధికారంలువుంచుకోబడినవి.

## షెడ్యూలు.

(1) రాగి సుబ్బానాయుడు కొలుకు తీసుకొని యుండే ప్లాటు:

(తూ) వుూటుకూరు పొలిమేర
(ద) అచ్చి గురవడి సాగుబడిభూమి
(ప) పల్లాపు కోటిగాడుభూమి, కటారి చెంచునాయుడుభూమి, కొండూరు పట్టాభిరామిరెడ్డిభూమి.
(ఉ) కోత్రియందార్ల భూమి, మట్టిదిబ్బలు

యీ హద్దులలోని సుమారు య 3-0

(2) కొండచేనుప్లాటు:

(తూ) అండె సుబ్బయ్య సాగుబడిచేను
(ద) ఫారస్టురిజర్వు కొంతవరకు, రాతిచిప్పలగని కొంతవరకు
(ప) కోత్రియందార్లభూమి.
(ఉ) బొర్రాయిగుంట కొంతవరకు, కోత్రియందార్ల భూములు కొంతవరకు.

యీ హద్దులలోని య 9-0

(3) వావిళ్లదిబ్బ ప్లాటు A

తూర్పు: దేవండ్ల బసిరెడ్డి మెట్టభూమి.
దక్షిణం: సైదాపురం ఫారెస్టు రిజర్వు.
పడమట: నటరాజ మైకాప్లాటు, వల్లూరు బుడగనాయుడు భూమి.
ఉత్తరం: వావిళ్ల దిబ్బ ప్లాటు B

సుమారు య 2-0

(4) వావిళ్ల దిబ్బ ప్లాటు B

తూర్పు: దేవండ్ల బసిరెడ్డి మెట్ట.
దక్షిణం: వావిళ్ల దిబ్బ ప్లాటు A
పడమర: నటరాజా మైకా ప్లాటు.
ఉత్తరం: ఆదూరు అచ్చమ్మభూమి.

సుమారు య 4-0

(5) బూతరుగనిప్లాటు.

తూర్పు: దేగపూడికి పోవురోడ్డు
దక్షిణం, పడమర, ఉత్తరం } సాగుబడి చేను

యీ హద్దులలో సుమారు య 8-0

(6) అండామానుప్లాటు.

తూర్పు: సాగుబడిచేను
దక్షిణం: ప్రస్తుతము అర్జాటు అప్పులస్వామి కట్టుకొనియుండే కంచెలు
పడమర: సైదాపురంపోవు బండ్లబాట
ఉత్తరం: గజలక్ష్మి మైకాప్లాటు.

యీ హద్దులలో సుమారు య 4-0 యిందులోని వేస్టుగుట్టలతో సహా

(7) పూటికి తూర్పు రాటితోపులోని వేస్టుగుట్ట

తూర్పు: రాటితోపు
దక్షిణం: వనకట్ట
పడమర: గ్రామము
ఉత్తరం: రాటితోపు.

యీ హద్దులలోవుండే మైకావేస్టుగుట్ట.

కోడూరు వెంకటరమణారెడ్డి — రిసీవరు.

రాయజీవీధి - నెల్లూరు.

## నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘ కార్యవర్గ సమావేశము

మన జమీందారీ రద్దుబిల్లు గవర్నరు జనరల్ ఆమోదమును పొందినది. విలంబన లేకుండా అమలుచేయుటకు, అది తిరుగా గవర్నరు జనరల్ ఆమోదము పొందుట జరుగవలసియున్నది.

ఈవిషయమును గూర్చి సాధకబాధకాలు ఆలోచించి కర్తవ్యం తీర్మానించుటకు మన జిల్లా సమావేశము కలసియున్నది.

కావున ముఖ్య జమీన్ రైతునాయకుల సమావేశం తే 6-5-49 ది సా॥ 3 గంటలకు నెల్లూరులో జమీన్ రైతు ఆఫీసులో జరుగును. తామెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

బి. పేరారెడ్డి – అధ్యక్షుడు.
రా. మహానంది – కార్యదర్శి.


# జమీన్ రైతు

విరోధి చైత్ర బహుళ పాడ్యమి
29-4-1949 : : శుక్రవారం


## రాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనవిషయంలో కాంగ్రెస్ అగ్రనాయకత్రయ నివేదికపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గతీర్మానం కొద్ది మార్పులతో ధోరణిలో నడచినా, సంతృప్తికరంగానే వున్నది!

ఆంధ్రోద్యమకర్త, భాషారాష్ట్ర మాత్రకారుడు డాక్టరు పట్టాభి హితవచించినట్లు శాశ్వతముగా చెన్నపురిపై ఆంధ్రులు హక్కులు వదలుకోవలె నంటుండగా, "చెన్నపురిమీద తమకున్న హక్కులను వదలుకోవాలని ఆంధ్రులకు సలహాయివ్వడం సాధ్యంగా భావించడం లేదు" అన్నది. బొంబాయి చీఫ్‌కమీషనర్ రాష్ట్రంగా పెట్టడాని కంగీకరించి, చెన్నపురి విషయంలో దాన్ని పాటించకపోవడం న్యాయమూరమని విమర్శించింది. ఎట్టి వివాదాలులేని విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, బళ్లారిజిల్లాలోని ఆదోని, ఆలూరు, రాయదుర్గం తాలూకాలతో వెంటనే ప్రత్యేకాంధ్రరాష్ట్రం ఏర్పరచవలసిన అవసరం వచ్చిందని హెచ్చరిస్తూ, మద్రాసులో, ఇతర రాష్ట్రాలలోను ఆంధ్రులు అత్యధికంగా నివసిస్తున్న భాగాలు ఆంధ్రరాష్ట్రంలో కలపడం విషయం పరిష్కరించుటకు సరిహద్దు నిర్ణాయకసంఘం ఏర్పడే వరకు వేచివుండుటకు అంగీకరించింది. ఈ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని గవర్నరుచే పాలింపబడే రాష్ట్రాల జాబితాలో చేర్చి రాజ్యాంగ చట్టంలో కనపరచాలని కాంగ్రెసును, ప్రభుత్వాన్ని కోరింది.

చెన్నపురిని చీఫ్‌కమీషనర్ రాష్ట్రంగా చేయడంకు ఒత్తిడి తీసుకురావడం వుచితంగావుంటుందిగాని, యింకా ఎన్నో విషయాలు పరిష్కరింపబడవలసి వుండగా దానివిషయంలో మాత్రం వివాదం పెంచుకొని అసలురాష్ట్రాన్నే వెనక్కిపెట్టడం భావ్యంగావుండదు. కాబట్టి అందరు రాష్ట్రకాంగ్రెస్ నిర్ణయాలను బలపరచి, దాని మార్గదర్శకత్వాన సత్వరం రాష్ట్రనిర్మాణానికి దోహదమివ్వడం అవసరం.

### నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్టక్రింద | 5.5 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 0.9 ,, |
| నెల్లూరుచెరువు | 9.4 ,, |

## మంత్రి గోపాలరెడ్డిగారి పర్యటన

### నెల్లూరు రోడ్డు రవాణా సంఘమువారి వినతిపత్రము
### మంత్రిగారి జవాబు.

మద్రాసుప్రభుత్వ ఆర్థికమంత్రి గౌ॥ శ్రీ గోపాలరెడ్డిగారు 27-4-49 వుదయము నెల్లూరు విచ్చేసిరి. నెల్లూరు రోడ్డు రవాణాసంఘమువారు 9-30 గంటలకు పురమందిరమున సభ యేర్పాటు చేసిరి. జిల్లాకలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, అసిస్టెంటు కలెక్టరు మున్నగు అధికారులు, లారీ, బస్సు స్వంతదారులు, ఆసేకులు సభకు హాజరైరి. సంఘముతరఫున శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (అధ్యక్షుడు) గౌ॥ మంత్రిగారికి ఒక వినతిపత్రము సమర్పించిరి.

వినతిపత్రములో తమకున్న కష్టనష్టములజెప్పిరి. ప్రస్తుతము ఆర్. టి. ఓ. ఆఫీసు కడపలో వున్నదనియు, పెట్రోలు యేరియా లైసెన్సింగు ఆఫీసు వేలూరులో వున్నదనియు అందువలన చాల యిబ్బందులు కష్టములు కలుగుచున్నవనియు, వాటి మార్పుదలవిషయం ఆలోచించవలెనని సూచించిరి. అదిగాక ప్రభుత్వము యేర్పరచిన రేటు, ప్రయాణీకులకు మైలు 1 కి 0-0-6 చాలదనియు, దానిని ప్రస్తుత పరిస్థితులనుబట్టి మైలు 1 కి 0-0-9 కు హెచ్చించవలసినదిగా కోరిరి.

టెంపరరీ పర్మిట్లు యిప్పుడు యిచ్చుచున్న కాలమునకుగాక యింకను జాస్తి కాలమునకు యిప్పించవలసినదిగా కోరిరి.

గౌ॥ మంత్రిగారి కోరికపై పలువురు స్వంతదారులు తమ యిబ్బందులను, కష్టములను యేకరు పెట్టిరి.

తరువాత వినతిపత్రమునకు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రత్యుత్తరమిచ్చిరి.

నెల్లూరు రోడ్డు రవాణాసంఘమును స్థాపించి తన్ను ఆహ్వానించి, తమకష్టములను నివేదించినందులకు తాను మిక్కిలి సంతసించుచున్నాననిరి. స్వంతదారులు తమ సౌకర్యములనేగాక, ప్రయాణీకుల సౌకర్యముల కూడా గమనించవలసివున్నది. అందువల్లనే ప్రభుత్వము రోడ్డు ట్రాఫిక్‌బోర్డులను యేర్పరచినది. కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుగాక మరి 5 గురు అనధికారసభ్యులు వున్నారు. ఈవిషయములన్నియు వారు బాగుగ ఆలోచించి తగురీతిని సహాయముచేసెదరు. ప్రయాణీకులుకూడ తమతమ యిబ్బందులను తెలియజేసుకొనుటకు ఒక ప్రయాణీకుల సంఘముకూడ ఏర్పరచిన బాగుండునేమోయని సూచించిరి.

పెట్రోలు విషయం. పెట్రోలు గవర్నమెంటు ఆఫ్ ఇండియా క్రింద వున్నది. చాలినంత పెట్రోలు వున్నదిగాని రవాణాసౌకర్యములు లేవు. 3 నెలలకు యీరాష్ట్రమునకు 57 లక్షల గ్యాలన్లు పంపకము చేయుచున్నారు. రవాణాసౌకర్యము లేనందున యింకను రేషనింగు 1 సం॥ లేక 2 సంవత్సరముల కాలము వుండవచ్చును. గ్యాస్‌ప్లాంట్‌చే నడుపుబడు బండ్లకు 25 మైళ్ల లోపల జరుపు రవాణాకు పెట్రోలు యిచ్చుటకు ప్రభుత్వము నిశ్చయించినది. ఇంకను సౌకర్యములు గూర్చు విషయం రోడ్డు ట్రాఫిక్ బోర్డు ఆలోచించుచున్నది.

ఆంధ్రజిల్లాలన్నియు రెండు భాగములుగా విభజింపబడినవి. ఒకటో రీజనుకు కడప ముఖ్యస్థానము. వుత్తర జిల్లాలకు రాజమండ్రి ముఖ్యస్థానము. ప్రస్తుతము మీకు కడప ముఖ్యస్థానము అయినందున చాల యిబ్బందులు కలుగుచున్నవని వినతిపత్రములో చెప్పితిరి. ప్రభుత్వము యీవిషయము యిదివరకే ఆలోచించి నెల్లూరు చిత్తూరు కృష్ణా గుంటూరు జిల్లాలకు మరొక రీజను యేర్పరచి నెల్లూరు ముఖ్యస్థానముగా యేర్పరచుటకు నిర్ణయించినదియు అందువలన మీయిబ్బందులు చాలవరకు తగ్గునవియు సెలవిచ్చిరి. బండ్లు లెక్కవగాని తెలుగు జిల్లాలుగా భాగింపబడినవియు దక్షిణాదిన బండ్లు జాస్తిగా వున్నందున, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర మొదలగు పట్టణములలో జిల్లా ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు ప్రతి జిల్లాలో వున్నారనియు చెప్పిరి.

మైలుకు 0-0-6 రేటుచొప్పున చార్జిచేస్తే చాలలాభము రాజాలదు. సరియైన లెఖలు వుంచవచ్చు. రోడ్డులాభముతోనే తృప్తిపడవలసియుంటుంది. జాస్తిచేయుమనికోరుట న్యాయముకాదు. మీరు అవిషయము వదలుకోవలెనని గౌ॥ మంత్రిగారు హెచ్చరించిరి.

టెంపరరి పర్మిట్లవిషయం. ప్రస్తుతం నాలుగు మాసములకుమాత్రం పర్మిటు యిచ్చుచున్నారు. అది చాలకష్టముగా వున్నదని చెప్పినందున ఒక సంవత్సరమువరకు టెంపరరి పర్మిట్లు యిచ్చు యేర్పాటు చేసెదనని నుడివిరి.

నేషనలైజేషన్ విషయంలో ప్రభుత్వం 5 సంవత్సరములలోపల నేషనలైజేషన్ పూర్తిచేయుట యిదివరలో యేర్పరచుకొన్నది. అయితే ప్రస్తుత పరిస్థితులలో అది అంతకాలములోగా కాకపోవచ్చు. మరి ఎక్కువకాలము పట్టవచ్చును. ప్రభుత్వము నడుపుచున్నప్పుడు ప్రజలకు యెక్కువ సౌకర్యము యేర్పడినది. పనివారలకుకూడ చాల యిబ్బందులు తొలగిపోయినవి. ఈరోడ్డు రవాణా సంఘమువారుకూడ ఒక వర్క్‌షాపును స్థాపించి సక్రమమైన పద్ధతులమీద పనిజరిపినయెడల చాల లాభకారిగా వుండునని నుడివిరి.

కేంద్రప్రభుత్వముకూడ నేషనలైజేషన్ పద్ధతినే ఆమోదించింది. రైలురోడ్డు పోటీ చాలవరకు తగ్గవచ్చును. యు. పి. లో ప్రభుత్వం [illegible] అన్నియు తీసుకొన్నాది. బొంబాయిలో కూడ ప్రయత్నము చేయుచున్నారు. హైదరాబాదు తిరువాన్కూరులలో ప్రభుత్వమే అన్ని బస్సులు తమ ఆధీనము క్రింద నడుపుచున్నవి. నేను త్వరలో తిరువాన్కూరునకు పోయి అచ్చట జరుగు పద్ధతి గమనించి వచ్చుటకు వెళ్లుచున్నాను. రోడ్డులు వేసి వాటిని సరియైన మరమత్తునందుంచి వారే దానిమీద లాభమును తీసుకొనుట న్యాయము. కావున ప్రభుత్వము నేషనలైజేషన్ చేసి పన్నుల దానిమీద వచ్చు ఆదాయమును, వారే తీసుకొనుట సమంజసము.

అన్ని బస్సులలో మునిసిపల్ బస్సులకంటె జాస్తి లాభములు రాజాలవు. అయినను యీవిషయం ఆలోచించవలసి వున్నది. ప్రభుత్వము తగుచర్య తీసుకొంటూ వున్నది.

మద్యపాననిషేధమువల్ల ప్రభుత్వమునకు 15 కోట్ల రూపాయలు లోటువచ్చినది. దీనిని భర్తీచేయు బాధ్యత ప్రభుత్వముపై నున్నది.

ప్రస్తుతము భూములపై పన్ను వేయుటకు లేదు. కొనుగోలుపై అమ్మకంపై పన్ను విధించ ప్రభుత్వము నిశ్చయించుకొన్నది. ఎంతవరకు పన్ను విధించేది యిప్పుడు చెప్పుటకు వీలులేదు. లారీలపై బహుశ నూటికి 50 వంతున హెచ్చుపన్ను విధించవచ్చును. యీకొత్త పన్నులు జూలై 1 తేది నుంచి అమలులోనికి వచ్చును.

పాత స్వంతదారులకు క్రొత్తగావచ్చిన వారికి కూడ రైయింగుల విషయములో పోటీ కలుగుచున్నది. ఎవరికీ నష్టము కలుగకుండ [illegible] కాలములు నిర్ణయించి యిచ్చుటకు ప్రభుత్వం ఆలోచించుచున్నది.

ఇంకను కొన్ని విషయములు ముచ్చటించి మంత్రిగారు తమ ఉపన్యాసము ముగించిరి.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్‌వారు గౌ॥ మంత్రిగారికి టీపార్టీ విందుగావించిరి.

గ్రూపు ఫోటో తీసుకోబడినది. ఈ సాయంకాలము బయలుదేరి శ్రీ గోపాలరెడ్డిగారు ఉదయగిరి, కనిగిరి తాలూకాలలో సంచారము కావించెదరు.

---

నెల్లూరు మూలపేటలో సుబ్రహ్మణ్యస్వామి వారి అక్షయ తృతీయమహోత్సవం 1 తేది జరుగును.

## జస్టిస్ యాహ్యాలీ మరణం

మద్రాసు హైకోర్టుజడ్జి శ్రీ యాహ్యాలీ మెదడులో నెత్తురు గడ్డకట్టిపోయినందున 22 తేది మరణించారని తెల్పుటకు విచారిస్తున్నాము.

యాహ్యాలీ చనిపోవునప్పటికి 56 సంవత్సరాల వయస్సు. నెల్లూరువాసి. మద్రాసు ప్రెసిడెన్సీకాలేజి, [illegible] కాలేజి, మద్రాసు లా కాలేజీలలో విద్యనభ్యసించి నెల్లూరులో న్యాయవాదిగా ప్రసిద్ధికెక్కారు. 1921 లో నెల్లూరు మునిసిపాలిటీకి అధ్యక్షుడుగాగూడా ఎన్నుకోబడ్డారు. నెల్లూరులో పబ్లిక్ ప్రాసిక్యూటరుగా, ప్రభుత్వ ప్లీడరుగా పనిచేశారు. మద్రాసు కౌన్సిలుకు సభ్యుడుగాగూడా ఎన్నికయ్యారు. 1936 లో జిల్లాజడ్జిగా నియమించబడ్డారు. ఇన్‌కంటాక్సు అప్పిలేట్ ట్రిబ్యూనల్‌కు అధ్యక్షుడుగా పనిచేశారు. 1945 లో మద్రాసు హైకోర్టుజడ్జిగా నియమింపబడిరి.


## ఆవు పెయ్యి పోయింది

పుల్లవర్ణం, నిలువుకొమ్ములు గలిగి చెవుక్రింద వాతవేసియున్న వడిరకం కట్టుకూచ ఆవుపెయ్య షుమారు 20 రోజులనుండి కానిపించటంలేదు. పోలిక తెలిపిన రు 10 లు బహుమానం.

ఆవ్వారి రామసుబ్బయ్య
మరుపూరు - పొదలకూరుపోస్టు – నెల్లూరుజిల్లా.

## మూలవ్యాధి స్పెషలిస్టు

బొంబాయినుండి ఇప్పుడే వచ్చినాను – కొన్నిదినాలుమాత్రమే ఇక్కడవుందును.

మూలవ్యాధి
లూటీలు
భగందరాలు

ఆపరేషన్ లేకనే
బాగుచేయబడును

బొంబాయి – హైదరాబాద్ – కలకత్తా పత్రికలలో వేనవేలు ప్రకటి[illegible]
మూలవ్యాధి అలక్ష్యంచేస్తే ఫిషర్, తర్వాత యాటీదు ఏర్పడును జాగ్రత్త.

డాక్టర్ ధనంజయనాయుడు.
128, ఖజరంవారివీధి - నెల్లూరు.

# నెల్లూరు పట్టణంలో

— విమర్శకుడు —

## సంతోషం

విశాలాంధ్రకు ప్రారంభ మైన డాక్టరు మను దుస్థి అపహారణవార్త మరికొంతకాలం గాక పోయినా, నిరపరాధులైనా మేలుకొనడం చాల సంతోషం.

చివరకు, ఎట్టకేలకు, ఆ మేడు కట్టించిన్నికో నూడా 26 తేది పంచి వేయబడినది, హైకోర్టులో పిటిషనకూడా 27 తేది త్రోసివేయబడినది.

ఈ విశాలనిర్మాణంలో, యీ ఆనందమును ప్రకటించడంలో, ఈ శమ్యాలనిచ్చు ప్రకటనంలో డాక్టర్ రామచంద్రారెడ్డిగారికి ఒక్క మాట మన్నించని మరేపత్రిక కనిపించదంటేనే; అట్లే మనసున్నదికూడా ఒక్క వి. యస్. సుబ్రహ్మణ్యంగారు మరేమందిరన్నట్లే కనిపించడంలేదు.

హాస్టి మనికొంతకాలం. ఉత్తర-దక్షిణ ధృవాల కున్నంత రేఖా. ఇక యీ యిరువురికి ఎంగ పొత్తు ఎందుకుండేది!

## ఔను! అది స్వభావం

ఎందుకైన మన్నించిన్న పచ్చికైనకూడా కాలిపోవడం స్వభావం.

దురావా! నిరపరాధులమయినా, చేర్చేవారు ఆ హాళ్ళకేవలంగానే గాయపడ్డారు. అప రాధులు మేంపేకామని, ఇక్కడివాండ్లు చేయలేదని ఒప్పుకుంటారా? నీవు పలానివాళ్లు చేశారు పలానివాళ్లు చేయలేదని సాక్ష్యం చెప్పగలవా? అసలు నీవూ, మేమూ అప్రదేశంలో వున్నామా? యిరువురూ యితరులవలన విన్నమాటలేగదా! కట్టుంటున్నట్లు పలానావాళ్లు చేసినారు, పలానా వాళ్లు నిరపరాధులనని చేసువ్రాసినవని నింద వేసినది సాధారణంగా? నీవన్నట్లు ఒకవేళ నిరపరాధులు లేరంతంటే యిందుకైనా మన్నించిన్న తోమరికి పచ్చికైనకూడా కాలదంపర్వ భావమే కదా!

## అహారకమిటీ

30 తేది హరిజనదిన మైనందున జిల్లా అహార కమిటీ మేనెల 5 తేది జరుగుతుంది.

## హరిజనదినం

30 తేది రాష్ట్రమంతటను హరిజన దినోత్సవం జరుపుతున్నారు.

కోటపోలూరు హరిజన దేవాలయప్రవేశంలో 30 తేది శ్రీ గోపాలరెడ్డిగారు పాల్గొంటున్నారు.

వెంకటగిరిలో హరిజన దేవాలయ ప్రవేశానికి "అగమశాస్త్రాలు సమ్మతించడంలేదు" అంటు న్నారట వెంకటగిరిరాజాగారు.

హరిజనగోత్రం తాము పెట్టుకోవడానికి (హరి జన నాయకుడు పట్టాభిగోత్రం, రాజాగారి గోత్రంవలెనే 'శేషగ్లగోత్రం') హరిజనుడిపేరు తాము పెట్టినవారూ పెట్టుకోవడానికి (హరిజను డైన 'యాదవ'పేరు అకే 'యాదేంద్ర' అని నాగ రికరంతంగా దిద్దుకున్నారు.), తమయింట ప్రతి వివాహంలో రెండోస్త్రీయుడైన ఒక హరిజనుడికి వివాహంచేసి, ఆతన్ని యేనుగఅంబారీతో తెచ్చి, అతిలంబ్రాలు తాముపోసుకోవడానికి సమ్మతించిన అగమశాస్త్రాలు, హరిజన దేవాలయ ప్రవేశానికి ఒప్పుకోలేదుకాబోలు? ఏమి అగమశాస్త్ర వినోద పండితప్రశ్నంతే!

ఉత్తర హరిజనదినోత్సవాలంటే ఇక కార్యాని పూనుకోవడం అవసరం. హరిజనులను పట్టణ యిండ్లలో వంటలకు కుదర్చండి, హోటళ్లలో వడ్డించడానికి కుదర్చండి, హరిజనహోటల్లొకటి నెల్లూర్లో స్థాపించి అంతా హరిజనమయంచేసి, అక్కడకు అందరూవచ్చి భోంచేసేటట్లు చేయండి. వచ్చే 30 తేదీనాడు మేడు 1 కు 10 లకు లిమిటెడ్ కంపనీగా అట్టిహోటల్ను స్థాపించి ప్రధాన మంత్రిచేత ప్రారంభోత్సవం చేయండి. కాంగ్రెస్‌వారంతా అక్కడే భోంచేయండి. అక్కడే కాంగ్రెస్ఆఫీసు పెట్టండి; ప్రత్యేక హరి జనహాస్టేలులు తీసివేసి అక్కడక్కడ పట్టణు యిండ్లమధ్య వేర్పాటుగా కల్పించండి. అంతే గాని యిటిమాత్రం వృత్తివున్నవాలు లాభంలేదని మా మనవి. యిట్టివి యికాకెక్కవుండేగాకే విజ్ఞం భించేట్లు చేయడం ముఖ్యం.

## ప్రమాదాలు

సర్వేపల్లి ముప్పింయూరతి కాలీబీ ఆమె మద్రాసు మూర్‌మార్కెట్టువద్ద నూర్య యుండియా యిన్సూరెన్సువారి మోటారుసైకిల్ క్రింద 12 తే పాయంత్రం పడి మరణించినది. పాపం! పేదరాలు, ముగ్గురుబిడ్డలు. భర్త అయిదువేలరూపాయల నష్టా నికి నోటీసుయిచ్చారు.

• • •

24 తేదికాలులు వెంకటగిరిలో రీలింగ్ మిష నులో పనిచేస్తున్న 16 పంల కుర్రవాడు సోడి యమ్ నైట్రేట్ కలిపిన అన్నంతిని హాస్పిటల్లో మరణించాడు. మరి ముగ్గురు కుర్రాళ్లమాత్రం వమన మైపోయినందున బ్రతికారు.

## గోపాలరెడ్డిగారి కార్యక్రమం

27 తేది వుదయం నెల్లూరురోడ్డు రవాణాసం ఘంవారి విజ్ఞప్తిచందుకొని, మధ్యాహ్నంనుండి వుదయగిరిపల్లికి, కనిగిరి, కందుకూరు, కావలి తాలూకాలు పంచరించి 29 వ రాత్రి నెల్లూరువచ్చి, 30 వుదయం కోటపోలూరు హరిజన దేవాలయ ప్రవేశంలోపాల్గొని, ఆదారిన మద్రాసుకు వెళ్లెదరు.

## హరిజన దినోత్సవం

రేపు 30 తేది నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో జిల్లాజడ్జి శ్రీ వై. సుబ్బారావుగారి అధ్యక్షతన హరిజనదినోత్సవం జరుగును. ఉదయం 7 నుండి మ॥ 12 దాక అఖాత్రింతం దేవాలయాలలో హరి జనప్రవేశము. మధ్యాహ్నం నుండి సహపంక్తి భోజనాలు, సభలు, పాటలతో రాత్రిదాక వీరు ప్రోగ్రాం వుంది. అందరూరావలసిని తా సెల్డా కు నారాయణరావుగారు పిలుస్తున్నారు.

• • •

30-4-49 శనివారం ఉదయం 8 గంటలకు కోటపోలూరులోని భుకేశ్వరస్వామివారి దేవస్థా నములో అర్థికమంత్రి, గౌ॥ బెజవాడ గోపాలరెడ్డి గారి యాజమాన్యమున యం. యల్. ఏ. కమతం సుబ్బరామిరెడ్డిగారి అధ్యక్షతన హరిజన ప్రవేశము జరు గును. అభిమానులు విచ్చేయుమని ధర్మకర్త తిరుమల వెంకటరమణారెడ్డిగారు పిలుస్తున్నారు.

• • •

24 తేది ఉదయం జిల్లాకలెక్టరు మలయప్పన్ గారు నెల్లూరు కటారిపాళెంలోని హరిజనుల గుడిసెలు పరీక్షించారు. హరిజనుల నెల్లరను సమా వేశపరచి త్రాగుడువల్ల కలిగే చెడుగులను బాగా చెప్పి చెవులకెక్కించారు. వారి మంచిమాటలు విని ఆ హరిజనులంతా కలిసి ఆ వాడలోని ఇళ్లన్ని వెతికి 10-12 కాపురు సారాయి కుండలను తయారుచేసేవారి చేతనే పగులగొట్టించిరి. కేవలం కేసులకోసం పోలీసులు చేసేపనికంటే పరిపాల కుడుగా మలయప్పన్ వలె వారి అజ్ఞానాన్ని వదలగొట్టడం యెంతో హర్షనీయంగున్నది. ఇతర ఉద్యోగులకు యీపని ఆదర్శనీయము.

— కొరవ 10 వ పేజిలో

## కస్తూరిదేవి విద్యాలయవార్షికోత్సవం

(5 పేజీ కొరవ)

క్రింద జరిపించవచ్చునని బోధించిరి.

ఈ విద్యాలయం ముందుముందు అభివృద్ధి చెందునుగాక అని ఆశించుచు తమ వుపన్యాస మును ముగించిరి.

## యోగ్యతా పత్రములు

శ్రీమతి కుట్టిమాలు అమ్మాళ్ (శ్రీ మాధవ మీనన్ సతీమణి). హిందీ పరీక్షలలో జయము పొందినబాలికలకు యోగ్యతాపత్రములనుపంచిరి.

## వినోద ప్రదర్శనలు

తదుపరి విద్యాలయ బాలికలచే అనేక వినోద ములు, నాట్యములు జరుపబడినవి. మహాత్మాజీ, కస్తూరిబా ఛాయా సందర్శనము.

ఆచార్య ఆత్రేయచే రచియింపబడిన 'ఇట్లా ఎందరో' అను తెలుగు నాటికను బాలికలు చాల చక్కగ నటించిరి. అందు ముఖ్యముగ కుంతి పాత్రమును ధరించిన బాలికకు ఆత్రేయగారు రూ 5/- లు బహూకరించిరి.

విద్యాలయ బాలికలు తెలుగు పరి తేరంగ నాట్యము, పండరిగాన్రి, అష్టపది, పింగ్ పింగ్ మొదలగు వినోదములను ప్రదర్శించిరి.

స్వర్గా శేషమ్మను. తెలుగు శిక్షణపొంద, 'మేవాడ పతనము' అను హిందీ నాటకమును విద్యార్థినులు అత్యద్భుత నటనా కౌశలముమాపి ప్రదర్శించిరి.

## వందన సమర్పణము

శ్రీమతి కనకమ్మగారు వార్షికోత్సవమునకు సహాయపడిన వారికిని, అధ్యక్షులు వారిపతీ మణిగారలకు వందనములు సమర్పించిరి.

స్వాతంత్ర్య భారతమాత సందర్శనము, జన గణమన గీతముతో సభ రాత్రి 9 గంటలకు ముగింపబడెను. — "మా ప్రత్యేక విలేఖరి"

★ కోవూరులో గొప్ప సినిమా హాలు ★

శ్రీ సీతారామాంజనేయ టాకీస్

ప్రొప్రయిటరు — నెల్లూరు వెంకటరెడ్డి



చంద్రలేఖతో ప్రారంభం మేనెల రెండవ వారంనుండి

## నోటీసు

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా కృష్ణాపురం గోత్రిత్రయం .నాఘ్రస్తుడగు లేటు చక్రి వర్తుల రామానుజాచార్యులవారికి పుదుక సంతానము లేదు, దాయాదులు దౌహిత్రులును యున్నారు. సదరు రామానుజాచార్యులవారికి నెల్లూరు గుంటూరు, చిత్తూరు జిల్లాలలో ఆస్తి వున్నది. సదరు ఆస్తిని వారి ద్వితీయ భార్యయగు కృష్ణాపురం నివాసురాలగు వెంకట లక్ష్మమ్మ తన జీవితకాలము పొదు స్వాధీనంలో వుంచుకొని అనుభవించుటకు మాత్రమే హక్కు కలిగి వున్నది. ఆ పిమ్మట సదరు లేటు రామానుజాచార్యులకు దౌహిత్రులమున్నా వారసులకు దావకైరా లని సదరు ఆస్తియందు హక్కు కలిగి యున్నది.

లేటు రామానుజాచార్యులవారి ఆస్తిని వారి ద్వితీయ భార్యయగు వెంకట లక్ష్మమ్మ అన్యాక్రాంతములు చేయు దురుద్దేశ్యముతో యున్నట్లు తెలుస్తున్నది. సదరు ఆస్తిని ఆపరికారం వెంకట లక్ష్మమ్మ యేలాటి పరాధీనములు చేయుటకున్ను హక్కు లేదు. అట్లు చేసినను అవి చెల్లనేరవు-

గోమఠం రాఘవాచార్యులు
ఉచ్చిరెడ్డిపాళెం – కోవూరుతాలూకా

## నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

అసలు 1949 సంవత్సరం నెం 24 కు.

నెల్లంకి వెంకటసుబ్బయ్య — వాది.
చిన్నకోట నాగేశ్వరరావు — ప్రతివాది.

వాదికిచ్చిట్టి ప్రతివాది తే 17–2–1946 దిన వ్రాయించియిచ్చిన ప్రాంసరినోటును బట్టి యీ నెంబరున వాది ప్రతివాదిమీద రు 5900/- లకు దావా తెచ్చియున్నాడు. తే 2–7–1949 దికి వాయిదా వేసివున్నది.

—బి. నరసింహమూర్తి, వకీలు.

## నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 2 of 49

కొవ్వూరు శ్రీ వరదరాజస్వామివారి దేవస్థానం ట్రస్టీ - పేసవూరు బలరామిరెడ్డిగారు —వాది
(1) కాటంరెడ్డి వెంకురెడ్డివగైరా —ప్రతివాదులు
2-వ ప్రతివాది: కొడ్ల లక్ష్మివరదారెడ్డి పొశేక - పెనుబల్లి - కోవూరుతాలూకా

యీ నెంబరువారి మిమ్ములను 2-వ ప్రతివాదిగా చేర్చి మీమీద ఫస్లీ 1356, 57 ఫసలీల వర్తాలు రాబట్టుకొనుటకు, భూములు స్వాధీనం పొందుటకు దావా తెచ్చినందుకు మీకు నోటీసునిమిత్తం తే 23–6–49 దికి వాయిదా వేసియున్నది. కనుక మీరుగాని ఆక్షేపణలను సదరు వాయిదా రోజు పగలు 10 గంటలకు యీ కోర్టువారి యెదుట మీరు హాజరై తెల్పుకోవలెను. లేనియెడల మిమ్ములను యెక్సుపార్టీ చేయుదురని తెలుసుకోవలెను.

—డి. సుబ్రహ్మణ్యం - వాదిప్లీడరు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 96 of 48.

మందలపు వెంకటప్పనాయుడువగైరా —వాదులు.
యంగటిపాటి వెంకటసుబ్బయ్యవగైరా

యీ నెంబరు పాలిభాగరి వ్యాపారమునకు సంబంధించిన కోగుపల్లెలోని వెంకటేశ్వర మైకాసైనుబడ్డ యందు చరాస్థి నెల్లూరు కాసుశేలవారి అగ్రహారంలో వాయింటివద్ద తే 1–5–1949 ది మధ్యాహ్నము 3 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

— చరాస్థి వివరాలు —

మైకాకొండ్లు, వేస్టుగుట్టలు, తెలుపులు, ద్వారబంధనములు, కొంతాంతాలాకు మైకప్పసామాను వగైరాలు, 2 మంచములు.

—టి. ఆర్. పరమశివం, రిసీవరు.

## నెల్లూరు సబ్ కోర్టులో

అసలు నెం 84 / 1948 కు

పేకు రాఘవయ్య — వాది.
సభియారీవగైరాలు — ప్రతివాదులు.

—ఫ్లవర్ మిల్లు లీసుహోల్డ్ యాలంప్రకటన—

పైనెంబర్ను కోర్టువారు తే 19–4–1949 దిన చేసిన ఉత్తర్వుప్రకారం నెల్లూరు సంతపేటలో రాజాల్లాపు పెద్ద పెట్ట్యాక్టిలో వుండే లేటు షేక్ కాశేము ఎస్టేటుకు సంబంధించిన ఫ్లవర్ మిల్లు లీసు హోల్డు రైటును ప్రస్తుతం 6 మాసములకు మాత్రము యీ నెంబరు రిసీవరుగారు సదరు పిల్లవద్ద తే 6–5–1949 ది పుదయం 8–30 గంటకు యేలము చేయుదురని యిందువల్ల యావన్మందికి తెలుపడమైనది. యాలంపురతులు, షరతులు, రిసీవరు వారివద్ద యాలంలోనుగాని - అంతకుపూర్వముగాని తెలిసికొనవచ్చును.

యం. హనుమంతరావు, ప్లీడరు - రిసీవరు.
O. S 84/48 - సబ్ కోర్టు నెల్లూరు.

## నెల్లూరు ప్రిన్సిపల్ స్మాలుకాజు కోర్టులో

S. C. S. No. 95 of 1948

గరికం వెంకటనారాయణరెడ్డి — వాది.
గాళ్ల వెంకట నారాయణరావు హాశేక — రాజమండ్రి. —ప్రతివాది.

యీ నెంబర్ను వాదితాలూకు సంచ్లోకట్టులో పరితిరాణి లావాదేవి చేయుచూవచ్చిన తాలూకు బాకీ అసలువాయిదాలు రు 336–0–0 లు రాబట్టుకొనుటకు వాది ప్రతివాదిమీద దావా తెచ్చియున్నారు. ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణయున్నయెడల తే 30–4–49 ది పగలు 10 గంటకు కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను.

పి. ముత్యాలరావుగారు - వాదిప్లీడరు.

## యాలం

### మామిడి - నిమ్మతోపులు ఫలసాయం : యాలం

### 6 – 5 – 1949

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటతాలూకా నాయుడుపేటలో శ్రీ అల్లాడి కృష్ణస్వామిఅయ్యరుగారి చీనీతోపులు, నాయుడుపేట రైలుస్టేషనువద్దయుండు తోటయున్న - నాయుడుపేటగ్రామమునకు దక్షిణపువైపునవుండు రెండు తోటలలోయున్న మామిడి - నిమ్మ ఫలసాయములు. ఈ మూడుతోటలలోయున్న మామిడి - నిమ్మ 1949 సంవత్సరానికిమాత్రం యేలంద్వారా విక్రయించబడును. వృక్ష కాపుకు సంబంధంలేదు. తే 6–5–1949 ది సాయంత్రం 4 గంటకు నాయుడుపేట రైలుదగ్గర తోటలో బహిరంగయేలం జరుపబడును. ఏలంషరతులు వగైరాలు క్రిందివారివల్ల తెలుసుకోవచ్చును. యాలంషరతులకు లోబడి పాటలుపెట్టుటకుముందే పేము నిర్ణయించుమొత్తం ధరావతుకట్టి పాటలుపెట్టవలెను. పాట ముగియగానే ఆఖరుపాట మొత్తం పరిథము ధరావతుపోను మిగత పూర్తిగా చెల్లించవలెను.

పుదూరు, }
నాయుడుపేట. }

యేజంటు,
అల్లాడి రామలింగయ్య

## ఆంధ్రదేశమందంతటా - 30–4–49 విడుదల




| | | |
|---|---|---|
| నెల్లూరు | — | వినాయక సినిమా |
| విజయనగరం | — | పూర్ణథియేటరు |
| విశాఖపట్నము | — | పూర్ణాథియేటరు |
| కాకినాడ | — | సినిమా మెజస్టిక్కు |
| ఏలూరు | — | గోపాలకృష్ణాటాకీసు |
| భీమవరం | — | వెల్‌కమ్ టాకీసు |
| రాజమండ్రి | — | మినర్వా టాకీసు |
| విజయవాడ | — | జై హింద్ టాకీసు |
| గుంటూరు | — | న్యూసిటీ టాకీసు |
| తెనాలి | — | స్వరాజ్యటాకీసు |
| గుడివాడ | — | గౌరీశంకర టాకీసు |
| వరంగల్ | — | చౌదరీ టాకీసు |
| ప్రొద్దుటూరు | — | సీతారామ టాకీసు |
| మచిలీపట్నం | — | బృందావన టాకీసు |
| కర్నూలు | — | చాంద్ టాకీసు |
| బళ్లారి | — | పరిభాత టాకీసు |

బెంగుళూరులో త్వరలోనే విడుదల
న్యూ ఆపెరా - బెంగుళూరు కెంటు.

ఆంధ్ర, సీడెడు, నైజాము:
—డిస్ట్రిబ్యూటర్లు—

| | | |
|---|---|---|
| గాంధీనగరం విజయవాడ. | అమ్మవార్ల పోట్టు గుంటకల్లు. | 147, కింగ్స్వే సికింద్రాబాదు. |

మైసూరుకు: డిలైటు ఫిలిమ్సు - బెంగుళూరు సిటీ.

ఇతర చోట్లకు: అన్ని హక్కులకు; ఆర్. పద్మనాభన్ ప్రొడ్యూసర్ మద్రాసు.

# ★ తుంగభద్ర జలాశయ నిర్మాణము ఎంతలోవున్నది? ★

హాస్పేటకు మూడు మైళ్ల దూరములో నిర్జన ప్రదేశమయిన మల్లాపురము గ్రామములో తుంగభద్రకానకట్టకట్టి పెద్దజలాశయము ఏర్పాటు చేయుచున్నారు. అప్పటికి కొన్ని మైళ్ల పైనుండి విజయనగరపు సామ్రాజ్యపు కాలాలలో త్రవ్వబడి నేటికిని నీటిపారుదకు ఉపయోగింపబడుచున్న రెండు తుంగభద్రా కాలువలు కలవు. అవి ప్రస్తుతజలాశయ నిర్మాణ స్థలమునుండి 15 మైళ్లలోనున్న విజయనగర కోట శిధిలముల మీదుగ అనేక మైళ్లు పారుచుండును. కొన్నివేల ఎకరముల వరికి, చెరకు పైరుల కుపయోగపడుచున్నవి.

దక్షిణయిండియాలో యిప్పటికి నిర్మాణమైన పెద్ద జలాశయములన్నిటికంటె పెద్దదియగు మెట్టూరు జలాశయము 935 కోట్ల ఘన అడుగుల నీరు నిలువచేయుచున్నది. తుంగభద్రజలాశయము 11312 కోట్ల ఘన అడుగుల నీరునిలువచేయగలదు. సముద్రమట్టమునకు తాండేసును 14?30 అడుగుల లోను జబర్ డామ్ 1640 అ॥ ఎత్తుగ నుండి మిక్కిలి ఎత్తువనుండు రిజర్వాయరగును. డాం 158 అ॥ ఎత్తున వుండును. మద్రాసు, బొంబాయి రాష్ట్రములలో 78వ, మైసూరు హైదరాబాద్ స్టేటులలో, 55 మైళ్లు నీటమునుగును. ఈ జలాశయము వలన రాష్ట్రములో హాస్పేట, బళ్లారి, ఆలూరు పత్తికొండ కర్నూలుతాలూకాలలో కొలిమిగాను, పెనుగొండ ఆకోని తాలూకాలు ఎక్కువ నీరుపారగును. 294 వేల ఎకరములకు నీరు అందును. ఇచ్చటనుండు యంత్రములవలన 27 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి తయారగును.

## నిర్మాణం—సిబ్బందివివరాలు

ఈ జలాశయనిర్మాణం 28-2-45 ప్రారంభింపబడెను. 20 వేల మంది కూలీలు పనిచేయుచున్నారు. అధికసంఖ్యాకులు విశాఖపట్నంవారు. ఈరిజర్వాయరు పునాదులు త్రవ్వడం కట్టడములు, కాలువ పనులు అతినవీనశాస్త్రీయ పరికరములతో నిర్మించుటలేదు. కేవలము పురాతనపద్ధతియేగాదు కాలువలు త్రవ్వుటవరకు మానవబలము నుపయోగించుచున్నారు. యంత్రముల నుపయోగించలేదు. పునాదుల పనులు రంధ్రములుచేసి మందువుంచి పేల్చుట, బ్రిడ్జిలైవరాళ్లు, మట్టికూలీలద్వారా కైవ్యాగనులలో పోయుట, యింజనులద్వారా తోలించుట జరుగుచున్నది. డాంకట్టడమయింకా ప్రారంభించలేదు. ప్రథమ సం॥ లోనే పూర్తి కావలసిన సిబ్బంది హెడ్ క్వార్టర్సు నిర్మాణం, వర్కుషాపుల నిర్మాణము 5వ సం॥ వచ్చినను పూర్తికాలేదు. ఉద్యోగులలో కొందరు క్వార్టర్సులేనందున హాస్పేటలోనే యుంటున్నారు. ఆఫీసుపరికరములుగూడ యింకా పూర్తిగా చేరలేదు. ఇంకను స్పెషలు ఇంజనీరుక్వార్టర్సు ఏమి కట్టవలెనో, ఏమి కావలెనో ఆలోచించుచునే యున్నారు.

1948 అక్టోబరునాటికి పునాదులు త్రవ్వుట పూర్తియగునని, 1952 వ సం॥లో తప్పక పూర్తి చేస్తానని, 1948 మార్చిలో పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రిగారు ప్రకటనచేసినారు. ఇలాగే పనిజరిగిన 3 సం॥కు బదులు 6 సం॥కు అంటే 1955 నకు గూడ పూర్తిగాదు అని తెలిసినవారి అభిప్రాయము. స్పెషల్ చీఫ్ ఇంజనీరు కావలసిన పరికరములు త్వరగా తెప్పించకపోవుట, క్రిందియుద్యోగులను అదుపులోనుంచుకొనకపోవుట పని మందగమనమునకు కారణములని తెలియుచున్నది. గోవిందరాజయ్యంగారు ఇదివరకే రిటైరుకావలసినవారు. పై అధికారుల అవ్యాజానురాగము వలన ఇంతవరకును ఉద్యోగము పొడిగింపబడినది. పొడిగింపబడిన కాలముగూడ గత నెలలోనే అయిపోయినదని, తిరుమలయ్యంగారుగాని వెంకట్రామయ్యంగారుగాని అస్థానములో నియమింపబడుదురని వార్తలలో వెనకా అస్థానమునకువచ్చిన పనిచేక దక్ష నడచునని తెలియుచున్నది.


కూలీల కొరకనిసమయములో విశాఖపట్నమునుండి కూలీలను తరలించుకవచ్చి పనిని తరచేగమున నడిపించి రిటైర్ అయిన ఎగ్జిక్యూటివు ఇంజనీరు భాగవతుల వెంకటసుబ్బయ్యగారి పనిముడితనము ప్రశంసనీయము. వారుంటే కూలీలు అధికముగా పనిచేయుటయేగాక, విపరీతముగు ప్రేమ కన్పరచెదరట. ఈ రిజర్వాయరు పని పూర్తి యగువరకు వారి ఉద్యోగము పొడిగించియుండిన పని చురుకుగా జరుగుచుండెడిదని తెలియుచున్నది. పైవారి ఆదర అభిమానముందు యిది సాధ్యమా? మాతనపట్టణములో సినిమాహాలుకట్టుకొనెదమను స్థానికులనవదలి మద్రాసునుండివచ్చు ఆరవవారికి ఎదురుచూచుచున్నారు. కాఫీ భోజన హోటలు ఓ అయ్యంగారికి లైసెన్సుయిచ్చి రెండవవానిని చేరనియ్యలేదు. పోటీలేదుగదా యిది ముదుపు చెల్లించుకొనుటయేగాని భోజన ఫలహారములు బాగుగనుండుటలేదు. ప్రాథమికపాఠశాల మాష్టరులారవవారే. 8 సం॥నుండి ప్రాథమికపాఠశాల పోస్టు తెమవారికొరకు ఖాళీగానుండెను. వీటి అన్నిటి వలన ఆరవ అభిమానము, ఆధిపత్యము అర్థమగుటలేదా? పోనీ ఎవరైన మునుకువనముంటే చాలు వనుకొంటే అదియులేదు. క్వార్టర్సులేక సరియైన భోజనము, కాఫీలులేక, సినిమాలులేక, పిల్లలకు తెలుగుభాషలో చదువులేక, హాస్పిటలులో మందులులేక ముప్పావులు మూడుమైళ్లు హాస్పిటలుకు తిరుగుతుంటే పనియేమగును. పనియందు దృష్టి ఎటులుండును. ఇప్పటికి కొరకలేకుండా వీలాగు సర్దుకోగలరు. గతనెలలో నేను వెళ్లినప్పటికి గోవిందరాజయ్యంగారు పనిచేయుచున్నారు. సూపర్నెంటు యింజనీరు, ఆర్. వెంకట్రామయ్యంగారు, ఎగ్జిక్యూటివ్ యింజనీర్లు ముగ్గురు. పైవారందరు ఆరవవారే. సబ్ డివిజనల్ ఇంజనీర్లు 16 గురికి 7 గురు తెలుగువారు. డాంపునాదులు త్రవ్వుట యింకా పూర్తికాలేదు. కాలువత్రవ్వుట జరుగుచున్నది. నిర్మాణమునకు సున్నముచేరలేదు. రాయి కొంతచేరినది.

ప్రజలు, యం. ఎల్. ఏ.లు మేల్కొనవలెను. ఆహారకొరతనుండి కోట్లకొలదిధనము యితరదేశములకు గుమ్మరించి పెద్దనిర్మాణమునకును భయపడుచున్న యీదినములలో తగిన దురుసుగా పనిజరుపకపోవుట విపరీతవిరుద్ధముగాదా?

మాచ్ ఖండ్ విద్యుచ్ఛక్తి నిలయము నిర్మాణమతిమందరముగా సాగుచున్నది. దానికి కావలయు పని ఇతరదేశముల కార్డరు ఇచ్చి తెప్పించినయంత్రసామగ్రి దక్షిణాదికి పొరబాటున విశాఖాముతో చేరినదని తెలియుచున్నది. సరళ విదేశములనుండి తెప్పించు ప్రయత్నించుచున్నారట.

నిర్మాణము ప్రారంభించుటకు తయారుగనున్న పెద్ద జలాశయము రామపాదసాగరము పాపికొండ కృష్ణ సంగమేశ్వరం ఎన్నివేటు పూర్తిచేసినారు మూడుసంవత్సరము లలోగా పని ప్రారంభించవీలులేదు. ఈప్రభుత్వము వచ్చినతర్వాత ఆంధ్రదేశములో ఎన్నో అవకాశములున్నను ఒకపెద్దరిజర్వాయరుకు పునాదులువేయుటగాని, పూర్తిచేయుటగాని జరుగుచున్న పనులు త్వరగాజరుగునటుల శ్రద్ధవహించుటగాని జరుగలేదు. ఆంధ్రప్రాతినిధ్యము ఈ విషయములో అసెంబ్లీ, కౌన్సిలు సభ్యులమీద ఒత్తిడి తీసుకరావటము, వారు మంత్రివర్గముమీద ఒత్తిడి తీసుకరావడము, మద్రాసు ప్రభుత్వముచేత పనిచేయించుకోవడముఅవసరము. ఆంధ్రదేశ భవిష్యము నిర్ణయించు ఈ సమయములో ప్రతియొక్కరును విద్యుచ్ఛక్తిధర్మ మెంత వరకు నెరవేర్చుదురో చూడవలసియున్నది.

—నాగినేని వెంకయ్య.
అధ్యక్షులు: ఆంధ్రరాష్ట్రజమీన్ రైతుసంఘము.




## చెన్నూరుయినాంకు ధాన్యంశిస్తును - ధనశిస్తుగామార్చండి

చెన్నూరు, బుచ్చిరెడ్డిపాళెం శ్రీ కోదండరామస్వామివారి పూర్తియినాం గ్రామము. ధాన్యంరేట్లు య 1.కి 10 తూములవరకు వున్నది. మదరాసు రెంటుడిక్షన్ యాక్టు ఈ గ్రామమునకు అన్వయింపజేసి ధాన్యంరేటును రొఖం క్రిందమార్చుచు రైతువారితోపాటు తగ్గించవలసినదిగా మద్రాసురాష్ట్ర నూతనప్రభుత్వమును కోరుచున్నాము. ఇప్పటి ధరలప్రకారం య 1.కి రు 100/- ల వరకు రైతులుగావుండు నోరులేనిమేము చెల్లించుచూ అప్పులపాలగుచున్నాము. ఇట్టి గ్రామములోని శిస్తుల సంగతిగాని, రైతుల కష్టనష్టములుగాని గమనించక య 1-కి 20/- లు రేటుక్రిందవుండు జమీందారీ శిస్తులను రైతువారితగ్గించుటలో గవర్నమెంటువారికి న్యాయములేదు. అతికష్టమునకులోనైయున్న యీ గ్రామ రైతుల విషయములో వెంటనే జోక్యంకలుగజేసుకొని ధాన్యంశిస్తులను రొఖం క్రిందకు మార్చుచు రైత్వారీరేట్లకు తగ్గించవలసినట్లు రాష్ట్రప్రభుత్వమును కోరుచున్నాము.

—కే. వెంకురెడ్డి.

## ప్రొద్దుటూరులో అర్థంలేని ప్రొక్యూరుమెంటు

రైతులు ధాన్యాన్ని యిస్తామని తహస్సీలుకట్టుకు మైకములేక చాలాయిబ్బంది పడుచున్నామని ప్రభుత్వమువారు నిర్ణయించినధర 17-3-0 అయితే మిల్లర్లు 16-4-0 మాత్రమే అడుగుచున్నారని, ప్రభుత్వమువారికి పిటీషన్లు పెట్టుకున్నారు.

ఆహారశాఖామంత్రి గౌ. డా. రాజన్ గారు అసెంబ్లీలో ప్రశ్నలకు జవాబిస్తూ, మేము ధర నిర్ణయించాము. మీరు ఎట్లాగన్నా అమ్ముకొండి మాకేమీ సంబంధంలేదన్నారు. తక్కువధరకు కొన్నట్లు రుజువుపరిస్తే చర్యతీసుకుంటామన్నారు. అది ఎట్లాసాధ్యము? మిల్లరు ఇచ్చేధరములో రు 17-3-0 అని అక్షరాల వ్రాస్తిస్తారుగదా?

చాలామంది రైతులు మావద్ద ధాన్యము నిల్వవున్నవని ప్రభుత్వోద్యోగులకు తెలియపర్చుచున్నారు. కాని యింతవరకు ధాన్యమును తీసుకొని వెళ్లకపోగా యీనెలాఖరులోగా అనుమతి పొందిన ప్రొక్యూర్మెంటు ఏజంటుకు యిచ్చివేయాలని కృష్ణాజిల్లా కలెక్టరుగారు ప్రకటనచేయడం చాలాశోచనీయం.

ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘాలకు ధాన్యసేకరణయిస్తే రైతులకు యిబ్బందివుండదని మిల్లర్లవల్ల ప్రొక్యూర్మెంటు సరిగా జరగటంలేదని, ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు మొదలు గ్రామకాంగ్రెసుసంఘాలవరకు తీర్మానాలుచేసినా రైతులు ఆందోళనచేసినా ప్రభుత్వమువారు యింతవరకు శ్రద్ధతీసుకోనలేదు.

రైతులు ధాన్యాన్ని ప్రభుత్వము నిర్ణయించిన రేటుకు ఇష్టమంటూంటే - యీనెలాఖరులోగా ధాన్యం యిస్తేయివ్వండి, లేకపోతే మేము వచ్చామంటే, ధర తగ్గిస్తాము - శిక్షిస్తాము. అని కలెక్టరుగారు ప్రకటనచేయటం చాలా ఆశ్చర్యంగా వుంది. రైతులకు ప్రభుత్వముపై యీర్ష్యభావము కలుగుతుంది. కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే తగినధరకు కొనునట్లుగా చేయవలెనని కోరుచున్నాము.

భీమవరపు వెంకటేశ్వర రెడ్డి.
ప్రె॥ కా॥ గ్రా॥ కాం॥ సంఘం - ప్రొద్దుటూరు.

## "కవిబ్రహ్మ" ఏటుకూరి వెంకటనరసయ్యగారికి సన్మానం

కవిబ్రహ్మ సన్మానసంఘ కార్యదర్శి ఆవుల గోపాలకృష్ణమూర్తి గారిట్లు తెలుపుచున్నారు. కవిబ్రహ్మ ఏటుకూరి వెంకటనరసయ్యగారికి ఆంధ్రరాష్ట్రవాసులతరపున గుంటూరులో జూన్ మాసంలో అఖండ సన్మానం జరుపుటకు ఆవసరమైన ఏర్పాట్లు చేయుటకై పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరిగారు అధ్యక్షులుగను, ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు కార్యదర్శిగను, రాష్ట్రంలోని వివిధప్రాంతాల ప్రముఖులతోను ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడింది. ఈసందర్భములో కవిబ్రహ్మ సన్మాన సంచిక నొకదానిని ప్రచురించుటకు నిర్ణయింపబడినది. కాబట్టి కళాభిమానులు, పండితులు, కవులు, కళారాధకులు అభిమానులు కవిబ్రహ్మ సాహిత్యాన్ని గురించి పద్యగద్య రచనలు మే 15 లోగా పంపవలెనని కోరుచున్నాను. తెలుగేతరవిరాళములుగూడాపంపవలసిందనికోరుచున్నాను.

| — జమీన్ రైతు — | |
|---|---|
| సాలుచందా | రు 6—4—0 |
| విడిప్రతికి | 0—2—0 |

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.
బందరులో బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.
తిరువాన్మియూర్ బ్రాంచి: 15, పుట్టపాడుకోనివీధి - పెరుంగుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.


శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

పసిపిల్లలకు
అజీర్ణము మొదలి విరేచనములు వచ్చును. ఆపైన పాండువు, కామెర్ల, వాపు మొదలగు రోగములు వచ్చును. ... తల్లిపాలు ... బిడ్డ ... మంచిది. అందుకు

బాలసఖ

వాడుడు. ఇది అజీర్ణము, ... బలహీనత ... మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డ ... ఉత్సాహము, ఆరోగ్యము, ... సీసా 2—0—0

పి. ఆర్. గోపాల్ బ్రదర్సు.
బ్రాంకిరోడ్డు :: :: నెల్లూరు.




స్వచ్ఛమైన
నీలగిరి
తైలము
వాడండి-
సాకరియా డిపో
—నెల్లూరు—

కుష్ఠు * బొల్లి
పేహామచ్చలు — సెగ — సవాయి వగైరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే వ్రాయుడు.
ఎ. వి. రెడ్డి - ప్రొప్రయిటరు.
ఏ. రెడ్డి అండ్ కో, [రిజిస్టర్డు]
గోపాలపురం — తూర్పు గోదావరిజిల్లా
—(వయా) - రేలంగి—


# —నెల్లూరు ముచ్చట్లు—

కారవ

## వెల్లాయపాళెం ప్రొక్యూర్‌మెంటు

కావలి టి. యస్. ఓ గారు ప్రొక్యూర్‌మెంటు స్పెషల్ డూటీమీద వెల్లాయపాళెం వచ్చి రైతులకు బద్ధవిరోధిన్నీ, కొత్రియుండాయి కావమరస్సీ, ఏజంటున్నూ, గ్రామమునసబు అయిన వారింట్లోదిగి, రైతులను పిలిపించి యిదివరకు నిర్ణయించిన ధాన్యంగాక ఎక్కువ యివ్వమని కోరినాడని, కుర్యోమెంట్రో యిదివరకు నిర్ణయించిన ధాన్యమే హెచ్చుగా వున్నది, ఎట్లయినా అంతవరకిచ్చు కుంటామని ప్రతిమాలు కుంటే నానా దుర్భాషలు మాట్లాడి, కొంపల్లో వున్న ధాన్యాన్నంతా వీధుల్లో పోయిస్తానని వెట్టివాళ్లనుపిలిచి దబాయించి, ఎక్కువధాన్యం యిచ్చేట్టు వ్రాయించుకొన్నారని, భయానికి వ్రాసిచ్చామని, రైతులకు విరోధైన ఏజంటు మరోవ్యక్తులతో ఈ నాటకం జరిగిందని, ఆ రైతులు ఫిర్యాదుచేస్తున్నారు. వారివారికుండే భూములు, యితర్లతోపాటు వారు యివ్వవలసిన ధాన్యము, నిర్ణయించి తీసుకోడం బాగానే వుంటుంది. మిగులుధాన్యాన్ని రైతులు తప్పక యివ్వవలసిందే. కాని ఏజంటుమాటలువిని నిర్ణయించిన ధాన్యంగాక అధికం యివ్వమని కోరడం, రైతులను నానాదుర్భాషలాడడం, అవమానపరచడంమాత్రం తగనిపని. అధికార్లు జాగ్రత్తగా ప్రవర్తించకపోతే వారిమీద తగినచర్య జరుపవలసి వుంటుంది. మర్యాదగా మాట్లాడడం ముందు నేర్చుకుంటె యీలోకంలో అధికార్లకు మన్నన వుంటుందని తెలుసుకోడం కూడా అవసరం. మరొక అధికారినివేసి వీరిమంచిచెడ్డలు విచారించి వుచితవిధంగా చర్యజరుపుదురని పై అధికార్లను కోరుచున్నాము.

## సూళ్లూరుపేట లోన్ & సేల్స్ సొసైటి

సూళ్లూరుపేట లోన్ అండ్ సేల్సు సొసైటి పక్షాన ఎక్కువ బాకీలున్నవని, అధికారులలో ఆందోళనున్నట్లు తెలుస్తున్నది.

ఈఆందోళన రాజకీయపక్షాలలోను, ఎలక్షన్లలోను ఏర్పడ్డ వాటి ఆధారంగా యిట్టివాటిమీద కూడా ఆకిరణాలు ప్రసరిస్తున్నవి.

బాకీలవిషయాన్ని విమర్శించేటప్పుడు అది జమీందారీ ప్రాంతమని, యిదివరకే సాధారణంగా రైతులు ఎత్తుబడివున్నారని, దానికితోడు 55, 57, 58 ఫసలీలు వర్షాభావంవల్ల చాలాభాగం పంటలు చెడిపోయినవని, 56 ఫసలీలో అధిక వర్షంవల్ల పంటలు నష్టపడ్డవని, అనగా గత 4 ఫసలీలు క్షామబాధవల్ల రైతులు దెబ్బదిన్నారని, కావున అట్టిరైతులకు చేయూతనిచ్చి బాకీలు వసూలుచెయ్యాలని, వారిపట్ల కనికరంచూపాలని గమనించవలసి వుంటుంది.

బాకీదార్లనుండి వసూలుపరచి అపహరణ జరిగివున్నట్లైతే తీవ్రచర్యతీసుకోవలసి వుంటుందేగాని బ్యాంకివారిచ్చినడబ్బుకు నేగిలేనప్పుడు, బాకీదార్లకుకొంత అవకాశం ఇచ్చినందువల్ల నష్టముండదు. యెదటిపక్షంవారు అర్జీలుపెట్టి తమకు చెడుపుచేయిస్తారేమోననే భయంతో అధికార్లు వ్యవహరిస్తున్నట్టున్నది. ఎలక్షన్ పక్షాలను, రాజకీయపార్టీలను మరచిపోయి, రైతులపట్ల న్యాయమైన కనికరంతో వ్యవహరించవలసినదని అధికార్లను కోరుచున్నాము.

అక్కడ స్థానికమైన యిరుపక్షాలూ, ఎలక్షన్ మున్నగు పక్షభేదాలను మరచిపోయి, కాలిండీ వసిష్టిని సెష్టికార్యాభివృద్ధినిగూర్చి పాటుపడితే ప్రజలకు ఎంతో లాభదాయకంగా వుంటుంది.

## కావలి ఎలక్షన్

కావలి హోల్‌సేల్ కోఆపరేటివ్ స్టోరు ఎలక్షన్ను 10 తేదిన వున్నదని, యిరుపక్షాల వాదా విడివిడిగా 144 సెక్షన్ జారీచేసినట్టు కూడా తెలుస్తుంది.

'ఇంతింతై వటుడింతయై భూమిపై యింతై నభోరాశిపై అంతై' అన్నట్లు యీనాటికి 144 సెక్షన్‌దాకా పాగింది. రేపు 177 సెక్షను, ఎల్లుండి 302 సెక్షన్ వరకూగూడా పాకి, కడకు 107 సెక్షన్ అమలు జరుగుతుందిగాబోలు!

ప్రజాస్వామ్యానికి ఎక్కువ కట్టుబాట్లు గావాలి. అవి లేకపోతే అరాచకమవుతుంది గాని ప్రజాస్వామ్యం కానేరదు. ఇరుపక్షాలు యీ రాజనీతిని గ్రహిస్తేనే ఎన్నికలకు అర్హులౌతారు. అంతవరకు సూపర్‌సీడ్ చేసి, ఆఫీషియల్ మేనేజర్ను నిర్ణయించడమే బాగుంటుందేమో?

## ఉదయగిరి వ్యవసాయశాఖ

బండి పట్టాలపంపకం వగైరాలనుగూర్చి వ్యవసాయశాఖవారు చేస్తున్న కుంభకోణాలను వ్రాస్తున్నారు. మంత్రిగారొచ్చినపుడు అట్టివేవైనావుంటే ప్రత్యక్షంలో చెప్పకొండి, ఏదైనా న్యాయంగలగడాని కవకాశముంటుంది.

## ధాన్యం దొంగరవాణా

నెల్లూరుతాలూకా పంటపాళెం, విరుగుంటపాళెం వగైరా ప్రాంతాలనుంచి వుప్పుటేటివద్ద పడవలకు నెత్తిమూటలతో ధాన్యాన్ని రవాణా చేయడం, అక్కడనుంచి పడవలలో తిప్పగుంటపాళెం వగైరా రేవులగుండా యితరచోట్లకు రవాణా కావడం జరుగుతున్నట్టు వార్తలొస్తున్నవి. ప్రతి సంవత్సరం యీ ప్రాంతంనుండి విశేషధాన్యం దొంగతనంగా ఎగుమతైపోతుండడం మామూలైపోయింది. అధికార్లు ఏమాత్రం శ్రద్ధపుచ్చుకోడం లేదు. ఎవ్వడైనా పట్టుకొన్నా వారికి లాభాలు కల్గుతున్నవేగాని రవాణాఅగడంలేదు. ఈ కలెక్టరుగారైనా ప్రత్యేకశ్రద్ధవహించి యీ దొంగరవాణాను అరికట్టుదురని కోరుచున్నాము.

## జేబుదొంగతనాలు

ఇవి నెల్లూరులో విపరీతంగా పెరిగిపోతున్నవి. కపాడిపాళెంలో జేబుదొంగలఫ్యాక్టరీ ఒకటున్నట్టున్నది. దానిలో కావలసినంతమంది వుత్పత్తియి సిద్ధంగావున్నారు. దొరికినప్పుడు వీరిని శిక్షించేదానికంటే నివారణోపాయం వెతికితే బాగుంటుంది. చిన్నపిల్లకాయలు మొదలుకొని పెద్దలవరకు యీ వృత్తిలోబడి జీవితాలేచెడిపోతున్నవి. వెయ్యింటికి ఒకటికూడా పట్టుబడడం లేదుగాని, దినదినం యీఘోరాలు ఎక్కడబడితే అక్కడ జనసమ్మర్దమున్న చోటంతా జరుగుతూనేవున్నవి.

12 తేదినాడు నెల్లూరు రంగారెడ్డి సైకిలుమీద రైల్వేఫీడర్సురోడ్డున పోతుంటె ఒక దొంగనే పెద్దమనిషి, ఎదురుగుండా సైకిల్లోవచ్చి డేషగొట్టడం, వాళ్లిద్దరూ లేచి నొచ్చుకున్నట్టు నటిస్తూ రెడ్డిగారి 36 రూ॥ల పర్సు కొట్టేయడం, అందరు ఎవరుదారిన వారువెళ్లడం, అందులో ఒకక్షణమాత్రం పట్టుకొని పోలీసుకు అప్పగించడం జరిగింది.

18 తేది పట్టపగలు కోమలవిలాస్‌వద్ద రెడ్డినేని రామచంద్రయ్య కోటిలోవున్న పార్కరుపేనాను పిక్‌పాకెట్ చేశారు. అతన్ని పట్టుకొన్నారు: కపాడిపాళెం ఫ్యాక్టరీకి సంబంధించిన రాయవరపు అబ్రహాం అతనిపేరు. పోలీసు అరెస్టుచేసింది.

ఈ పిక్‌పాకెటింగ్ కేసులు నిర్మూలమాటంగా చెప్పాలంటే స్పెషల్ మేజిస్ట్రేటునువేసి ప్రత్యేకంగా విచారణజరపడం బాగుంటుందేమో?

## సారాయి కేసులు

15 తేది పాటింపాటిలో మన్నేపల్లి పోలంగాడియింట్లో 6 గాలన్ల వూట, 12 డ్రాముల సారాయిన్నీ; మన్నేపల్లి చిన్నోడియింట్లో 3 సీసాల సారాయి, 10 గాలన్ల వూట, కాపుడు పరికరాలున్నూ; మన్నేపల్లి కృష్ణవాడియింట్లో 8 గాలనుల వూట, రెండుశేర్ల కొంతిఅన్నమున్నూ; మన్నేపల్లి లక్ష్మిగాడు వురఫ్ కుంటివాడియింట్లో 8 గాలనులవూట, 1½ డ్రాము సారాయి, కాపుడుపరికరాలున్నూ; మన్నేపల్లి వెంకటిగాడింట్లో 12 గాలనులవూట, కాపుడు పరికరాలున్నూ పట్టుకున్నారు. ఈ వెంకటిగాడు మాత్రం పరారిచిత్తగించాడట. తక్కినవన్నిటి ముద్దాయిలను ప్రొహిబిషన్ సర్కిల్ అబ్దుల్ ఖాదరు, ప్రొహిబిషన్ సబ్‌యిన్స్పెక్టరు, యిందుకూరుపేట సబ్‌యిన్స్పెక్టరుగార్ల కృషిలో అరెస్టుచేశారు.

1 తేది నెల్లూరులో ముత్తుకూరు గేటువద్ద కొత్తమాలవాడ ఆములూరు మరియున్న 4 డ్రాముల సారాయి తెస్తుండగా పట్టుకొని అరెస్టు చేసిరి.

7 తేది మనుబోలు రావల వెంకయ్యను లైసెన్సు లేకుండా తియ్యాకల్లు తెస్తుండగా పట్టుకొనిరి.

15 తేది చింతారెడ్డిపాళెం దారా వెంకటస్వామియింట్లో 5 డ్రాముల సారాయి, 25 గాలన్ల వూటన్ను పట్టుకొని అరెస్టుచేసిరి.

10 తేది నెల్లూరు కటారిపాళెంలో సారాయి కాస్తుండగా పోలీసులువెళ్ళి పట్టుకొనిరి. 14 కుండల వూటదొరికింది. దాసరి చిన ఆదయ్య కాలికి బుద్ధిచెప్పాడు. వలుగుర్ని అరెస్టుచేశారు.

18 తేది నెల్లూరు షేక్ చిస్తిసాహెబు వెనార్స్ హాల్‌వద్ద త్రాగి న్యూసెన్సుచేస్తుండగా అరెస్టుచేసిరి.

19-4-49 తేది: రాచర్లపాడు, ఫారెస్టులో బొడ్డు చినరాగడు, దార్ల సుబ్బరాముడు అనువారలు రెండు పొయ్యిలుపెట్టి సారాయికాస్తుండగా, కోవూరు పోలీసు సబ్‌యిన్స్పెక్టరు డి. కె. శేషయ్య, రమణరావుగారలు పట్టుకొనిరి.

## బస్‌ప్రమాదం

యం. డి. డి. 278 బద్వేలి, కనిగిరి బస్సు క్రింద ఫిబ్రవరి 15 తేది దుత్తలూరు పామూరు మధ్య తెడ్డుపాడువద్ద చీర్లదిన్నె కొండమ్మ పడి చనిపోయింది. పేదరాలు. భర్తలేడు. ఇద్దరు బిడ్డలట. ఆ మెసంగతి వింజమూరు సబ్‌యిన్స్పెక్టరు ఏమిచేశాడు?

## లారిప్రమాదం

22-4-49 తేది రాత్రి వుదయగిరి నుండి నెల్లూరుకు బెల్లం తెస్తుండిన M.S.P. 906 లారి నెల్లూరుకు 15-వ మైలు వద్ద రోడ్డుకు తూర్పున పడి క్లీనరు లక్ష్మారెడ్డి వెంటనే మరణించాడు. డ్రైవరుకు ప్రాణభయంలేదు.

## పోలీస్‌కస్టడిలో చావు

ఇస్కపల్లె, పాతపాళెంలో 10 తేది చోరీ నేరముజరిగిందని, 11 తేది పోలీసులుపట్టి 8 మంది ముద్దాయిలు పోలీసుకస్టడిలో వుండగా యిందులో కల్లంగారి పోలయ్య 14 తేది వేకువ యిసకపల్లెలో చనిపోయినాడనివార్త. డాక్టరుసర్టిఫికేటు. చెవువెనక దెబ్బలున్నట్టు, యెడమచెయ్యి తొక్కినిపోయినట్టు చెప్తున్నది. దీన్నిగూర్చి కలెక్టరు నోటీసుకురాగా, కలెక్టరు, డి. యస్. పి., జిల్లాడాక్టరుగారలు 16 తేదివెళ్లి పూడ్చినశవాన్ని మరల తీయించి, జిల్లాడాక్టరు పరీక్షచేశాడని, ఆయనకూడా దెబ్బలున్నట్టు అభిప్రాయపడ్డాడని తెలుస్తున్నది. కొందరుపోలీసులకు తక్షణంట్రాన్స్ఫర్ ఆర్డర్లు పుట్టబడినవి. ఒకవేళ మనుషులు గాకపోయినా, దయ్యమైనా కొట్టుంటుందని, అది తగలరానిచోట తగిలినందున ఆ పోలయ్య శాశ్వతనిద్ర పొయ్యాడని మనమనుకోవలసి వుంటుంది. తక్షణచర్య ఏంజరిగేది వచ్చేవారం [illegible] దుదాము.

# చిత్రజగత్

## ఎడిటింగ్ చక్కగా లేకుంటే దర్శకుని ప్రతిభ బూడిదలో పోసిన పన్నీరే!

"Editing is the language of the film director" PUDOOKIN.

'ఎడిటింగ్', 'ఫిల్మ్ దర్శకునియొక్క భాష' అంటాడు, ప్రఖ్యాత రష్యాదర్శకుడు - పుడోఫ్కిన్. ఈ మాటల్లో 'ఎడిటింగ్'కుండే ప్రాధాన్యమంతా సూక్ష్మంగా చెప్పబడింది. విమర్శించే కొద్దీ, ఈ మాటల్లో సముద్రమంత అర్థముందన్న మాట బోధపడుతుంది.

'ఎడిటింగ్' అంటే ప్రతి సెల్యులాయిడ్ ముక్కనీ 'షాట్' తర్వాత 'షాట్' చొప్పున కూర్చటం. ఈపనికి ఒక టెక్నీషియన్ వుంటాడు. షూటింగ్ స్క్రిప్ట్ ననుసరించి ఎడిటింగ్ చేయటం ఆతనివంతు. దర్శకుడే ఎడిటింగ్ చేసినా చేయకపోయినా దానిలో ఆయన ప్రత్యేకశ్రద్ధ వహించితీరాలి. ఎడిటింగ్ చక్కగా లేకుంటే స్టుడియో భూమిమీద దర్శకుడు చూపెట్టిన ప్రతిభ సర్వస్వమూ బూడిదలోపోసిన పన్నీరవుతుంది. ఒక గంటన్నర సేపు నడిచే ఫిల్ములో ఏ నాలుగో వేల అయిదువందల బొమ్మలుంటాయి. వీటికి వుదీ మొదలూ నిర్ణయించుకొని, తెరకు పనికిరానివి తీసివేస్తూ ఒక క్రమానుసారంగా కూర్చుచేయాలి. ఒక దృశ్యానికి సంబంధించిన షాట్స్ ఎన్నైనా తీయొచ్చు. వాటిలో మంచివిగా ఏ ఒక్కటినో తక్కినవాటిని తొలగించేయవచ్చు – దర్శకుడూ అతని సహాయకులు ఎంతతోడ్పడ్డా, ఎడిటరుపని ఏమంత తేలికైందిగాదు– 'ఎడిటింగ్' కేవలం ఫిల్ము ముక్కల్ని అతుకుపెట్టుటకు కాదు – ప్రేక్షకులలో వివిధ రసానుభావాలను కలిగించేలాగున, కథకు పట్టుకలిగించి,– మనసులో నిర్మించుకున్న దృశ్యానికి ప్రాణంపోసి, తెరపైన చూపెట్టగలగటం. ఇది ఎడిటింగ్ వల్లనే సాధ్యమవుతుందంటే, ఎడిటింగ్ లోని విశిష్టత వేరేచెప్ప నక్కరలేదు.

### దర్శకుడే ఎడిటింగ్ చేయాలా?

ఎడిటింగ్ చేయవలసింది దర్శకుడేనా, మరెవరైనా చేయవచ్చా అనేదివిమర్శనీయాంశం. ఈవిషయంలో ప్రముఖుల భావాలు తెలుసుకోవడం మంచిది. పుడోఫ్కిన్ ఈయన మాక్సింగోర్కీ వ్రాసిన 'అమ్మ' మా కీటర్స్ బర్గ్ అంతం, ఆనే చిత్రాన్ని, ఆసియామీద తుఫాను అనేదాన్ని మరికొన్ని అమూల్యమైన రష్యాచిత్రాలను డైరెక్టు చేసినవిప్లవుడు అంతేగాక గొప్పసిద్ధాంతజ్ఞానం కలవాడు.

"దర్శకుడే ఎడిటింగ్ నిర్వహించాలి; అందులోనే ఆయన వ్యక్తిత్వం తేటపడుతుంది:అంటాడు పుడోఫ్కిన్.

'హిచ్ కాక్' అనే ప్రఖ్యాత బ్రిటిష్ ఫిల్మ్ దర్శకుడు,–"స్క్రీన్ప్లే రచనలోనే, ఫిల్మ్ నిర్మాణమంతా జరిగిపోతుంది. షూటింగ్ స్క్రిప్టు ప్రకారం ఎడిటింగ్ చేస్తాము కాబట్టి దర్శకుడే ఎడిటింగ్ చేయనవసరంలేదు; సూపర్ వైజ్ చేస్తే చాలు" అంటాడు.

పుడోఫ్కిన్ అభిప్రాయంలో, ఒక్కదర్శకునికే కాదు, ప్రతినటునికీ ఎడిటింగ్ లోపాలుండి.వీరిద్దరిమాటల్లో ఏదీ త్రోసేయవీలులేదు.-మనదేశంలో అమెరికాలోవలనే ఎడిటింగ్ వేరే టెక్నీషియన్ చేస్తాడుకానీ, దర్శకుడే ఎడిటింగ్ చేస్తే మరీ మంచిదేగా? కానీ ఎడిటింగ్ తెలిసినదర్శకు లెంత మంది వున్నారు?

#### ఎడిటింగ్ ఒకకళ

ప్రారంభదశలో ఎడిటింగ్ ఒకకళగా ఎవరూ గుర్తించలేదు. గ్రిఫిత్, ఛార్లీ చాప్లిన్ లు తమ ప్రాస్తకలనైన తెలికొన్ని ఉపయోగించుకొన్న మొట్టమొదటివారు - కానీ ఎడిటింగ్ యొక్క ప్రాధాన్యాన్ని బాగుగాగుర్తించి దాన్ని కళాయుక్తంగా చేయగలిగింది, రష్యాదేశమే! 1919 లో రష్యాలో ఫిల్ము పరిశ్రమ జాతీయంచేయబడింది. ఆ యేడే మాస్కో స్టేట్ స్కూల్ ఆఫ్ సినిమాటోగ్రాఫీ - కూడా ఏర్పడింది. వాళ్ళు సినిమాపరిశ్రమలో ప్రతి చిన్న అంశాన్ని యెంతో శ్రద్ధతో తెలిసికొంటూ ఒక నూతన అధ్యాయాన్ని మొదలుపెట్టారు.

#### 'ఎడిటింగ్'లో విశిష్టత

ఏదో ఒకదృష్టితోతీసి తెరమీదచూపించినంత మాత్రాన కెమెరాముందు కదిలిన ప్రతివస్తువూ ప్రాణంవున్నదాన్నిగా భావించకూడదు. కెమెరాముందు కదిలినంతమాత్రాన, తెరమీద కదిలినట్లు

**ఆమంచర్ల శేషగిరిరావు**

అనుకోటానికిలేదు. వేర్వేరు ఫిల్ముముక్కలనుకలిపి, ఎడిటింగ్ ద్వారా సాధ్యమయ్యే సంచలనమే చలనం. దానికిదంతా, (రా మెటీరియల్) (ముడిసరకు) ఆ వస్తువును ఇతరవస్తువులతోచేర్చి వివిధదృశ్యాల సమ్మేళనంలో ఒకభాగంగా చేసినప్పుడే దానికి 'ఫిల్ముప్రాణం' వస్తుంది.

ఫిల్మునిర్మాణంలో మూడుఘట్టాలున్నాయి. మొదటిది థీమ్ - (అంటే కథాసారాంశం) రెండోది దాని అభినయం, ఆక్షన్ - (ట్రీట్ మెంటులు) మూడోది అభినయం. తెరకు పనికొచ్చేలాగున షూటింగ్ స్క్రిప్టు తయారుచేయటం - సినిలో దర్శకుడు ఊహాజ్ఞానాన్ని, ప్రతిభా విశేషాన్ని ఉపయోగించి, సరియైనషాట్స్ నిర్ణయించుకొంటాడు. వాటినన్నింటినీ ఎలా 'ఎడిట్' చేయాలోకూడా యోచిస్తాడు. సినేరియో కాగితంమీద కలంతో ఎడిట్ చేస్తే దాన్ని భావనావీధిలో ఊహాచిత్రంగా నిర్మించుకొని, ఫిల్ముమీద షూటింగుచేయాలి. తర్వాత ఎడిటర్, ఫిల్ముముక్కలన్నింటినీ కూర్చుకొని షూటింగ్ స్క్రిప్టు ప్రకారం అతుకులు పెట్టుకుంటాడు. ఈ అతుకులు పెట్టడంలో వుండేవిశేషం, ప్రేక్షకులలో వివిధ రసోత్పత్తి కలిగించేలా కూర్చుచేయటమే. దర్జీవాడు గుడ్డపేలికల్ని చేర్చి అందమైన జాకెట్ ఎలా తయారుచేస్తాడో అలాగే ఎడిటర్ ఫిల్ముముక్కల్ని చేర్చి సజీవచిత్రాన్ని నిర్మిస్తాడు.

#### 'ఎడిటింగ్'మార్గాలు

ఎడిటింగ్ లో, ప్యారలలిజం,సింబాలిజం, కాన్ట్రాస్ట్- ఇలా ఎన్నో మార్గాలున్నాయి.

రాత్రి 12 గంటలు- ప్రేయసీ ప్రియులు కౌగిలిలో బంధించుకొన్నారు. దీన్ని తెలిపేందుకు వారినిచూపకుండా 12 గంటలప్పుడు గడియారంలో రెండు ముళ్ళూ కలవటం చూపవచ్చు- అప్పుడు 'సింబాలిజం' అంటాం.

ఒక ఫ్యాక్టరీ పనివాణ్ణి తెల్లవారి ఐదు గంటలకు ఉరితీస్తారు- జైలులో ఉరితీసేందుకు సిద్ధం చేస్తున్న దృశ్యం. కాలగమనం చూపవలసినప్పుడు ఉరి కంబం నీడయూరం చూపకుండా మత్తెక్కి... నదరీలో మనిషి చాల్లుతూవున్న ఫ్యాక్టరీ యజమాని



శోభనాచలవారి 'కీలుగుర్రం'లో ఒక సన్నివేశం.

చేతిగడియారం ద్వారా గంట తెలుపుతుందవచ్చు. ఇటువంటిదాన్ని ప్యారలలిజం అంటారు.

ఆకలితోమాడే అనాథుల దృశ్యంతో తీరికగా తెగతింటున్న తిండిపోతులదృశ్యం సంధించితే "కాన్ట్రాస్ట్" అంటాము. ఎడిటింగ్ చేయటంలో ఇటువంటి మార్గాల నన్వేషించటంలోనే వేస్తుంది. దానికోసం కృషి చేయటం దర్శకునకూ ఎడిటరుకూ విధి.

#### ప్రభుత్వం-బాధ్యత

కాబట్టి ఫిల్ము తయారుచేయటంఅంటే, ఏదో డ్రామాలాగే ఆడినదాన్ని కెమేరా మైక్రోఫోనులు దగ్గరుంచుకొని, ఫిల్ముమీద కెక్కించేయటంకాదు–ప్రతిఅంశాన్ని కళాదృష్టితో పరిశీలించి, విమర్శించి,దాని కనుగుణ్యమైన దృశ్యాన్ని మనసులో చిత్రించుకొని దానికి ప్రాణంపోయటమన్న మాట - సినిమా టెక్నిక్ లోని ప్రతి అంశాన్ని గ్రహించకపోవటంవల్లనే, ఈనాడు మనంచూసే చాలాసినిమాలు, డ్రామాలుగానే వుండిపోతున్నాయి కాబట్టి మన దర్శకులూ, టెక్నీషియనులూ మరింత సిద్ధాంతజ్ఞానాన్నికూడా సంపాదించి తాము చేస్తున్న పని కేవలం మెకానికల్ గా గాకుండా,కళాభరితంగా చేయవలసివుంది కానీ ఇప్పటికే ప్రోత్సాహంలేక వెనుకబడివున్న మనచిత్రకళ కాలగర్భంలో కలిసిపోకుండా ఏవోపది చిత్రాలు తీసి ప్రజలకు అందిస్తున్నకైనా మననిర్మాతలను అభినందించటం తప్పా? వ్యాపారదృష్టి అయితే మట్టుకు ఏంచెయ్యాలి? సినిమాలు బాగుపడాలంటే ప్రభుత్వమే పూనుకోవాలి- (అంటే ద్రోహి వంటి చిత్రాలను మూడేసిమాట్లు సెన్సారుచేయటంలాగాకాదు.) ప్రభుత్వం శ్రద్ధ వహించితేనే వినోదానికేగాక ప్రజల జీవితాలను బాగుపర్చేందుకు కూడా చిత్రపరిశ్రమ ఉపకరిస్తుంది చంద్రలేఖవంటి చిత్రాలను బాధ్యతారహితంగా తెగపొగిడి పరిజ్ఞానికాన్ని వంచించటం ప్రభుత్వం ప్రతినిధులు చేయతగినపని కాదు అంతకంటే, ప్రజాజీవితములను ప్రతిబింబింపజేసే చక్కని సామాజికచిత్రాలను నిర్మించవలసిందని. పెట్టుబడిదార్లకు సలహాయివ్వటం ధర్మం.

☘

#### సినిమాకబుర్లు

సుప్రసిద్ధ సినిమానటుడు చంద్రమోహన్ గుండెజబ్బుతో మరణించాడు. ఈయనకు 44 ఏండ్లు అవివాహితుడు. హిందీచిత్రం 'పుకార్'లో జహాంగీర్ పాత్రను మనం ఏనాటికీ మరచిపోలేం; చంద్రమోహన్ మరణంవల్ల చిత్రజగత్తుకి తీరనినష్టము కలిగిందంటేనిజం.

\+ \+ \+

వినోదపన్ను హెచ్చింపుపట్ల నిరసన తెలుపుతూ సి. పి. లో వారంరోజులు సినిమాలన్నీ మూసేశారు. దీని పర్యవసానం ఏమిటో? మనరాష్ట్రానికి దీనిప్రభావం వ్యాపిస్తుందా?

\+ \+ \+

భారత ఫిలింపరిశ్రమనుగూర్చి విచారించేందుకై ఒక విశేష ప్రతిభావంతుని నియమించదలచింది మనప్రభుత్వం అంటే, ఈకార్యం నిర్వహించగల సమర్థులు మనలోలేరన్న మాట!

\+ \+ \+

ఈనెల 6 వ తేదీ బొంబాయిలో షేమస్ పిక్చర్స్ లేబొరేటరీలో అగ్నిప్రమాదంజరిగి ఒకటిన్నర లక్షల నష్టంకలిగింది. తరచూజరిగే ఈఅగ్నిప్రమాదాలను అరికట్టేమార్గం కనిపెట్టలేరుగదూ?

\+ \+ \+


అబ్దుల్లాఫజాల్ భాయి ఇన్స్టిట్యూట్, సినిమాటోగ్రాఫీ మొదలయిన సినిమావిషయాలు బోధిస్తారు బొంబాయిలో కొన్నికోర్సులో మధ్యలో నిలిపేస్తున్నారట. కారణం, వీనివల్ల నష్టం కలుగుతుందని. ఏడాదికి 450/- చెల్లించి ఇంకంత డబ్బు ఖర్చుచేసిన విద్యార్థులకు కలిగినవష్టానికి ఎవరు బాధ్యులు?

\+ \+ \+

ఈనాడు మనకెలాంటి చిత్రాలుకావాలి?

జవాబు: శాంతారాంసృష్టించిన 'అప్నాదేశ్' అయితే ఆఫిల్ము మనదారి కెప్పుడొస్తుందో? నాకేం తెలుసు?

పరిఖ్యాతి చెందిన
లక్ష్మి సుగంధ వక్కపొడి



అన్నిచోట్ల దొరుకును
లక్ష్మీ బీటల్ నట్ వర్క్సు
ట్రింకురోడ్డు — నెల్లూరు
వక్కలు పొడిచేసి యివ్వబడును,

50 సంIIలుగా లోకప్రఖ్యాతిచెందిన
కామజ్యోతవటి
ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రపతనము మొదలగువానిని తొలగించి శుద్ధవీర్యమును పుట్టించి వృద్ధి చేయును. దాంపత్యజీవితమును సుఖమొందుటకు శ్రేష్ఠమైనది. వెల రు 2-8-0
కామస్తంభన
రతిక్రీడయందు పాటలేని ఆనందమిచ్చును. వీర్యమును స్తంభింపచుటకు శ్రేష్ఠమైనది. అతి స్థూలయిన యువకులకు, వృద్ధులకు,ఉత్సాహమిచ్చును. వెల రు 2-8-0
మదనమంజరీ ఫార్మసీ,
184, పైకాయలబజారోడ్డు – మద్రాసు.
నెల్లూరు : ఆర్యన్ ఫార్మసీ.
రాజమండ్రి: ఈశ్వరదాస్ & కో.,
బెజవాడ : శ్రీనివాస మెడికల్ స్టోర్సు

## లోకాభిరామాయణం
(1వ పేజి తరువాయి)

బ్రిటన్‌లో మహామంత్రి మండలి మార్పు పరిశీలనకోసం ఏర్పడింది. ఆ దేశ ప్రధాన రహస్యాలలో ముఖ్యమైనదొకటున్నదని వింటిమి. కేంద్రానికి ముఖ్యతకలిగింది. అందువల్ల ఆ ప్రధాన ఉపాధ్యాక్షుడు, మంత్రిమండలిపైన మహామంత్రి మండలిని ఆ ఉపప్రధాని అధ్యక్షతకే వెళ్లొప్పిస్తారు. దేశపు విదేశీయ వ్యవహారాలను పరిశీలిస్తూ, ఎప్పుడేది జరిగినదో, దానిని జరిపిస్తూవుండడం మహామంత్రి మండలిపని అని ప్రకటించారు. అయితే మంత్రిమండలిపని ఏమిటంటే? రహస్యరక్షణకే ఎమో.

• • •

అమెరికాలో అందరికీ ఉపకరించే ఆరోగ్య విధానం అమలుకు తేవాలని ప్రెసిడెంటు ట్రూమన్ సంకల్పం. మందు ప్రీలులుపుచ్చుకునేది. బిల్లు ప్రభుత్వము యుద్దేశ. ప్రత్యేకమైన పన్ను లు వేసి ఖర్చు వహించాలి చేస్తారు. దీనికి అప్పుడే డాక్టర్ల సంఘం అందుకు ప్రతికూలంగా ప్రచారం ప్రారంభించింది. శాసనసభలోకూడా కొందరు సభ్యులు దీని అనగా ఆరోగ్యవిధానాన్ని విరోధిస్తారట.

బ్రిటన్‌లో ఇటువంటి విధానం పద్ధతి ఉదయించేదు. ఆ మెరికాలో ఉండడం. ఆదేశంలో లేబర్ ప్రభుత్వం చాలకాలంగా ఉండటానికి పూర్తిగా చెప్పిన డెంటును గెల్పించింది లేబర్. అందుచేత లేబర్‌కు అనుకూలంగావుండే శాసనావళిని కొంత ప్రవేశపెట్టవలెనని ప్రెసిడెంటు ఆశేష. దానికి ఆక్షేపణ చెప్పేవారు ఆ దేశములుంటారు.

త్వరగా అమెరికాలో లేబర్ ఉద్యమం పైకి రాకపోతే అక్కడ రిపబ్లికన్ ఆర్థిక మాధ్యంలో పేద సాద బట్టకట్టలేరు.

---

## రైతులకు రైతు కాంగ్రెస్ హితవు
(1 పేజీ తరువాయి)

స్వరంగా సహకరించు కొనుటకుబదులు, వ్యతిరేకించుకొనుట కోసనీయము. ఇట్టి పరిస్థితులకు ముఖ్య కారణములలో ఒకటయిన పరిచారలోపమును యీ సంఘము వారు గుర్తించి రైతు కూలీసమస్యాద్వార పరిరాసము చేయవలసినదిగా జిల్లా, తాలూకా రైతు సంఘములు, రైతాంగ సేవకుల యీ సంఘము వారు కోరుచూ—

కూ౦కిన్స్ జిల్లా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా శ్రీ సాహు రెడ్డి

---

సుబ్బారావు రెడ్డిగార్లు యేర్పాటుచేస్తూ—

రాష్ట్రములో స్వార్థపరులు, అధికారుల కలహాటుపడిన చేతిదృష్టిలో అవినీతి నిర్మూలించుటకు మరాత్రిసు ప్రభుత్వమువారు చేసిన బ్లాక్ మార్కెట్ నిర్మూలన బిల్లుకు పార్టీవారి ప్రభుత్వ బిల్లుకు దోహద మొసంగునట్లు కృషి చేయవలసినదిగ ప్రతిజిల్లా, తాలూకా రైతు కాంగ్రెసు సంఘాలను కోరుచూ తీర్మానించారు.

—మా విలేఖరి.

---

## ఒంగోలు రెంటు కంట్రోలరు (సబ్‌కలెక్టరు) వారి కోర్టులో
**R. C. P. No. 81 of 1948**

మిస్. ఇ. కోశ్యం —పిటీషనరు.
మహమ్మద్ యూసూఫ్ బేగ్ —రెస్పాండెంటు.

పిటీషనరు తాలూకుయింటిని రెస్పాండెంటు వల్ల ఖాళీచేయించు నిమిత్తం పై పెంబయిటీషను దాఖలుచేసినందున రెస్పాండెంటు హాజరగుటకు ప్రకటనద్వారా నోటీసునిమిత్తం 23–5–1949 తేదీకి వాయిదావేయబడినది. కనుక తెలియవలెను.

య. శ్రీధరరావు, పిటీషనరుఅడ్వకేటు.

---

## రైళ్ల రాకపోకలు
—(•)—

ఏప్రెల్ 1 తేదీనుండి రైళ్ల రాకపోకలు మారినవి. నెల్లూరు పెద్దస్టేషనులో రైళ్ల రాకపోకల వేళల వివరాలు యీ క్రింద చూడవచ్చును.

### ఉత్తరం పోవునవి

| | | రాక | పోక |
|---|---|---|---|
| రాజమండ్రిప్యాసింజరు | ఉదయం | 7–27 | 7–47 |
| ఢిల్లీయక్స్‌ప్రెస్ | మధ్యాహ్నం | 1–42 | 1–45 |
| విశాఖపట్నంప్యాసింజరు | ,, | 3–45 | 3–50 |
| చిత్రుకుంట ప్యా॥ | సాయంత్రం | 6–33 | 6–48 |
| కలకత్తా మెయిల్ | రాత్రి | 10–14 | 10–19 |
| విశాఖపట్నంప్యాసింజరు | ,, | 12–24 | 12–31 |

### దక్షిణంపోవునవి

| | | | |
|---|---|---|---|
| మద్రాసు మెయిల్ | తెల్లవ | 4–2 | 4–7 |
| విశాఖపట్నం ప్యా॥ | ఉదయం | 5–25 | 5–30 |
| చిత్రుగుంటప్యాసింజరు | ,, | 8–54 | 8–59 |
| ఢిల్లీయక్స్‌ప్రెస్ | పగలు | 1–14 | 1–17 |
| విశాఖపట్నం ప్యా॥ | మధ్యాహ్నం | 1–48 | 1–58 |
| రాజమండ్రిప్యాసింజరు | రాత్రి | 7–26 | 7–41 |

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.
**O. S. No. 564 of 48**

భట్టరు రామమ్మ —వాది.
భట్టరు సుబ్బయ్యవగైరా —ప్రతివాదులు.

పై నంబరున వాదితెచ్చిన కంట్రిబ్యూషన్ వగైరా మొత్తమునకు దావా 1-వ ప్రతివాది భట్టరు సుబ్బయ్యకు నోటీసునిమిత్తం 11–5–49 తేదీకి వాయిదావేసియున్నారు. కనుక సదరుకోర్టువారిఎదుట ఆక్షేపణవున్నయెడల తెల్పుకొనకుండినచో భట్టరు సుబ్బయ్య పరోక్షమున తీర్మానించబడును.

కె. యం. కృష్ణశాస్త్రి,
వాదిఅడ్వకేట్.

---

## స్వీకారము

## గోసేవ

విడిప్రతి 0-6-0 లు. సంవత్సరం చందా రు 4.0.0.

కార్యస్థానము : మార్సిపేట – తెనాలి.

పశువైద్య మండలంద ప్రఖ్యాతి గడించిన అభినవ సహదేవ డాక్టరు యేలర్తి శ్రీరాములు చౌదరిగారి సంపాదకత్వాన వెలువడిన 'గోసేవ' మాసపత్రిక తొలిసంచిక మా కార్యాలయాన్ని అలంకరించింది.

గోమాత ముఖచిత్రము ఆకర్షణీయంగానున్నది. బాల్గోపాల అభయ మిస్తున్నట్లున్న చిత్రము, ముఖచిత్రానికి మరికొంత శోభను చేకూర్చింది. గోవు వ్యవసాయకునికి లక్ష్మి. నేడు దేశములో వ్యవసాయకుల సమస్యలను గూర్చి ప్రస్తావించే పత్రికలు కొన్నియున్నా, రైతులకుప్రాణపదమైన పశువులను గూర్చి, వాటిపోషణను గూర్చితెలిపే దేశీయ వైద్యసలహాలనిచ్చే పత్రికలు లేని కొరతను "గోసేవ" కొంతవరకు తీర్చింది. భారతదేశములో పశుసంపదకు కొదవలేదు. కాని పశుపోషణ శూన్యమైపోయింది. దేశభాగ్యమంతా గోమాతపై ఆధారపడి యున్నదనే నగ్నసత్యాన్ని 'గోసేవ' ప్రబోధించనే తెలియపరచింది. ఈపత్రిక వ్యవసాయదారులకుమార్గదర్శిగా వర్ధిల్లగలదని ఆశిస్తున్నాము.

---

పరిషాప్ప రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీతో స్నేహంగా వుంటున్నారనే నెపంతో, ఆరుమంది ముస్లింలీగ్ సభ్యులను లీగునుండి వెళ్లగొట్టారు.


# నెల్లూరు మణిటాకీసులో

**30-4-49 నుండి ఎనిమిదో వారం**

తారాపథంలో తళతళా పోతున్నది



శోభనాచలవారి

# కీలుగుఱ్ఱం

అంజలీదేవి ★ నాగేశ్వరరావు

★ ☆ ★ త్వరగా చూడండి ★ ★ ★


Printer Publisher & Managing Editor N. V. Rama Naidu ZaminRyot Power Press 170 Thipparajuvari St., Nellore